# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 230 | శనివారం 11-01-2025 | పేజీలు : 12 | వెల-6


## పిఠాపురంలో మినీ గోకులాలు ప్రారంభించిన పవన్ కళ్యాణ్

**రైతు యాతం నాగేశ్వరరావుకి గోవులు అందజేత**

**రాష్ట్రవ్యాప్తంగా 12,500 గోకులాలకు లాంఛనంగా ప్రారంభోత్సవం**

**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణాభివృద్ధి శాఖ నిధులతో అతి తక్కువ సమయంలో గోకులాల నిర్మాణం**



పిఠాపురం చీఫ్ బ్యూరో జనవరి 10పల్లె వెలుగు

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివ ృద్ధి శాఖల మంత్రిపవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గం, కుమారపురంలో మినీ గోకులాన్ని ప్రాంభించారు. క ృష?డి ఆలయం వద్ద నిర్మించిన ఈ గోకులాన్ని ప్రారంభించి రైతు శ్రీ యాతం నాగేశ్వరరావుకి అందజేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో రూ. 1.85 లక్షల వ్యయంతో దీన్ని నిర్మించారు. మినీ గోకులాన్ని ప్రారంభించి నాలుగు గోవులను రైతుకి అందజేశారు.

-మిగతా2లో





## నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలి

**రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ప్రారంభించామన్న చంద్రబాబు**

**నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని వ్యాఖ్య**

**రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామన్న సీఎం చంద్రబాబు**

గుంటూరుచీఫ్ బ్యూరో పల్లె వెలుగు

కొత్త ఏడాదిలో రాష్ట్రంలో నిర్మాణ రంగం వేగంగా అభివ ృద్ధి చెందాలని కోరుకుంటున్నానని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్మాణ రంగం అధ్వానంగా మారిందని అన్నారు. తమను నమ్మిన ప్రజలు 93 శాతం స్ట్రైక్ రేట్ తో విజయాన్ని అందించారని... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ప్రారంభించామని చెప్పారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో నిర్వహిస్తున్న నరెడ్కో ప్రాపర్టీ షోను చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ప్రధాని మోదీ విశాఖకు వచ్చి రూ. 2 లక్షల కోట్ల అభివ ృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారని చంద్రబాబు తెలిపారు. నిర్మాణ రంగంపై 34 లక్షల మంది ఆధారపడి ఉన్నారని చెప్పారు. ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చామని అన్నారు.

భూ సమస్యలకు సంబంధించి గతంలో ఎన్నడూ చూడని విధంగా దరఖాస్తులు వస్తున్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అక్రమాలే దీనికి కారణమని మండిపడ్డారు. భూ కబ్జాదారులపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామని చెప్పారు. ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే తమ లక్ష్యమని అన్నారు.

-మిగతా2లో

## ఆగని రచ్చ!




## 'సంక్రాంతి' నిలువు దోపిడీ..

**ప్రయాణికులను అడ్డంగా దోచుకుంటున్న బస్సులు**

**సాధారణ రోజులతో పోలిస్తే 50 శాతం అదనపు చార్జీల వసూలు**

**సీటుకో రేటు చొప్పున వసూలు చేస్తున్న ప్రైవేటు ట్రావెల్స్**

**తెలంగాణ ఆర్టీసీ స్పెషల్ బస్సుల్లోనూ చార్జీల బాదుడు**

**పండుగ వేళ ప్రయాణికులకు క్షవరం**




సంక్రాంతి పండుగకు ఊరెళ్లాలనుకున్న వారు నిలువు దోపిడీకి గురవుతున్నారు. రైళ్లన్నీ ఫుల్ కావడంతో గత్యంతరం లేక ప్రైవేటు బస్సులను ఆశ్రయిస్తున్న వారి జేబులు ఖాళీ అవుతున్నాయి. మరోవైపు, బస్సులు కూడా ఫుల్ అయిపోవడంతో అదనపు సర్వీసుల పేరుతో అందిన కాడికి దండుకుంటున్నారు. సీటుకో రేటు చొప్పున వసూలు చేస్తూ ప్రయాణికులకు సంక్రాంతి సంబరం లేకుండా చేస్తున్నారు. సాధారణ రోజులతో పోలిస్తే ప్రత్యేక సర్వీసుల పేరిట 50 శాతం చార్జీలను అదనంగా వసూలు చేస్తున్నారు.

-మిగతా2లో

## త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్యగణనకు శ్రీకారం



**జీవితకాలం ఉపయోగపడేలా స్కిల్ సెన్సస్ డాటా ఉండాలని మంత్రి సూచన**

**మంగళగిరి అనుభవాలతో మరింత అర్థవంతంగా సేకరణ**

**స్కిల్ డెవలప్‌మెంట్‌పై అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష**

రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే స్కిల్ సెన్సస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. దేశంలోనే తొలిసారిగా చేపట్టనున్న స్కిల్ సెన్సస్ విధివిధానాలపై స్కిల్ డెవలప్ మెంట్ శాఖ అధికారులతో మంత్రి లోకేశ్ ఉండవల్లి నివాసంలో సమీక్షించారు. మంగళగిరిలో చేపట్టిన నైపుణ్యగణన అనుభవాలను పరిగణనలోకి తీసుకొని మరింత అర్థవంతంగా, సులభతరంగా రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ చేపట్టాలని అన్నారు. స్కిల్ సెన్సస్ ద్వారా సేకరించిన డాటా యువతకు జీవితకాలం ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. ఆర్గనైజ్డ్ సెక్టార్లతో పాటు అన్ ఆర్గనైజ్డ్ స్కిల్ డాటాను కూడా సేకరించాలని అన్నారు. స్కిల్డ్ వర్కర్లకు టీడీపీ కేంద్ర కార్యాలయంలో తాము సొంత నిధులతో శిక్షణ ఇస్తూ ఉద్యోగావకాశాలు సైతం

-మిగతా2లో

## ఏపీ ప్రజలకు ప్రధాని మోదీ వెన్నుపోటు: వైఎస్ షర్మిల

**రాష్ట్ర ప్రజలను మోదీ దారుణంగా మోసం చేశారన్న షర్మిల**

**విశాఖ పర్యటనలో విభజన హామీలపై ప్రధాని ఒక్క మాట కూడా మాట్లాడలేదని విమర్శ**

**మోదీతో సీఎం చంద్రబాబుది సక్రమ సంబంధమైతే జగన్‌ది అక్రమ సంబంధమని వ్యాఖ్య**

**మన దేశాన్ని రక్షించుకోవాలి అంటే కాంగ్రెస్ పార్టీ అవసరమన్న షర్మిల**




ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచారని అన్నారు. హెూదా ఇస్తామని మోసం చేశారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేసిన మోదీతో సీఎం చంద్రబాబుది సక్రమ సంబంధమైతే జగన్‌ది అక్రమ సంబంధమని షర్మిల విమర్శించారు. ఈ మేరకు ఏపీసీసీ చీఫ్ ట్వీట్ చేశారు.

2లో

## పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు

**2023లో వీరసావర్కర్‌ను ఉద్దేశించి లండన్‌లో రాహుల్ గాంధీ వ్యాఖ్యలు**

**పరువు నష్టం కేసు వేసిన సావర్కర్ మనవడు సత్యకి సావర్కర్**

**రూ.25 వేల పూచీకత్తు బాండ్‌పై రాహుల్ గాంధీకి బెయిల్**

పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి పుణే కోర్టులో ఊరట లభించింది.

-మిగతా2లో




## రైతు భరోసాపై కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

**జనవరి 26 నుంచి రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలన్న సీఎం**

**పథకాల అమలుపై గ్రామాలు, మున్సిపాలిటీల్లో సభలు నిర్వహించాలని సూచన**

**26 తర్వాత అన్ని జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని వెల్లడి**

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జనవరి 26 నుంచి పథకాలను

-మిగతా8లో



# ఏపీ ప్రజలకు ప్రధాని మోదీ వెన్నుపోటు: వైఎస్ షర్మిల

"ఏపీ ప్రజలను ప్రధాని మోదీ దారుణంగా వెన్నుపోటు పొడిచారు. హోదా ఇస్తామని మోసం చేశారు. మొన్న మోదీ విశాఖ వచ్చినప్పుడు కనీసం విభజన హామీలపై ఒక్క మాట కూడా మాట్లాడలేదు. విశాఖ స్టీల్ మీద ఎటువంటి ప్రకటన లేదు. ప్రైవేటీకరణ మీద వైఖరి ఏంటో చెప్పలేదు. ఉత్తరాంధ్ర-రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ నిధులు గురించి మాట్లాడలేదు. కడప స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడలేదు. అలాంటి పార్టీతో టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకున్నాయి. ఇదెక్కడి న్యాయం. ఏపీ ప్రజలను దారుణంగా మోసం చేసిన మోదీతో చంద్రబాబుది సక్రమ సంబంధం అయితే... జగన్‌ది అక్రమ సంబంధం. బడుగు బలహీన వర్గాల ఓట్లతో గెలిచిన జగన్... రాజశేఖర్ రెడ్డి ఆశయాలను గంగలో కలుపుతున్నారు. రాజశేఖర్ రెడ్డి గారు మతతత్వ బీజేపీని నిరంతరం వ్యతిరేకించారు. ఆయన వారసులమని చెప్పుకునే జగన్ బీజేపీతో ఎందుకు కొమ్ముకొస్తున్నారు.

రాజశేఖర్ రెడ్డి వారసుల్లో బీజేపీని వ్యతిరేకిస్తుంది నేను మాత్రమే. ఈ రాష్ట్రంలో బీజేపీ వ్యతిరేక విధానాలపై పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే. మన దేశాన్ని రక్షించుకోవాలి అంటే కాంగ్రెస్ పార్టీ అవసరం" అని షర్మిల పేర్కొన్నారు.

# ఆగని రచ్చ!

**టీటీడీలో రగులుతున్న 'తొక్కిసలాట'**
**వాడీవేడిగా పాలకమండలి భేటీ**
**అధికారులపై ధ్వజమెత్తిన సభ్యులు**
**'అంతా మీవల్లే' అంటూ మండిపాటు**
**గళమెత్తిన ఛైర్మన్, ఇతర సభ్యులు**
**ఈవో వ్యవహార శైలిపై అభ్యంతరాలు**
**సమన్వయం లేనందునే విషాదమని వెల్లడి**

ఒక బృందంగా పనిచేయాల్సిన చోట ఎవరి తీరున వారు పనిచేస్తున్నారు. దీనివల్లే తిరుపతిలో దురెటన జరిగింది. మీ (అధికారుల) వల్ల మేం అందరం మాటపడాల్సి వచ్చింది.

**– ఛైర్మన్ బీఆర్ నాయుడు**

టోకెన్లు జారీ చేసే కేంద్రాల వద్ద పాలక మండలి సభ్యులకు డ్యూటీ వేసినా ఆనందంగా చేసేవాళ్లం. నలుగురు బాధ్యత తీసుకొని పనిచేస్తే ఇప్పుడు తల దించుకోవాల్సిన అవసరం ఉండేది కాదు.

**– బోర్డు సభ్యుల్లో ఒకరు**

'సామాన్య భక్తులు అన్యాయంగా ప్రాణాలు కోల్పోయారు. సీఎం చంద్రబాబు స్వయంగా వచ్చి తప్పు జరిగిందని క్షమాపణలు కోరాల్సి వచ్చింది. ఇంత పెద్ద వ్యవస్థను పెట్టుకొని.. ఎన్నో కార్యక్రమాలు చేసిన అనుభవం ఉంచుకొని కూడా చివరికి మాటపడాల్సి వచ్చింది. తప్పులు దాచుకోవాలని ప్రయత్నించొద్దు. అహం ప్రదర్శించడమే దీనికి కారణం. ఇకనైనా అందరం కలిసి పనిచేద్దాం!

**– బోర్డులో సభ్యుడైన ఒక సీనియర్ నేత**

తొక్కిసలాట ఘటనపై టీటీడీలో రచ్చ కొనసాగుతూనే ఉంది. గురువారం ముఖ్యమంత్రి ముందే ఈవో శ్యామలరావు, చైర్మన్ బీఆర్ నాయుడు మధ్య వాగ్యుద్ధం జరగగా... శుక్రవారం, వైకుంఠ ఏకాదశి రోజున తిరుమలలో జరిగిన టీటీడీ పాలకమండలి సమావేశం కూడా రచ్చ రచ్చగా మారింది. తిరుమల ఆలయ పాలనా వ్యవహారాల్లో అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై పాలక మండలి సభ్యులు నిప్పులు చెరిగారు. అధికారుల ఏకపక్ష తీరు వల్లే టీటీడీ చరిత్రలోనే మొదటిసారిగా సామాన్య భక్తులు ప్రాణాలు కోల్పోయిన ఘటన జరిగిందని విమర్శించారు. అధికారుల తీరుతో తాము తల దించుకోవాల్సి వచ్చిందని పలువురు సభ్యులు ధ్వజమెత్తారు. ప్రధానంగా ఈవో శ్యామలరావు వ్యవహార శైలిని పాలక మండలి సభ్యులు తప్పుబట్టినట్లు సమాచారం!



తొక్కిసలాట బాధిత కుటుంబాలకు చేయాల్సిన సహాయంపై తీర్మానాలు చేసేందుకు వీలుగా తక్షణం బోర్డు సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. దీంతో... శుక్రవారం టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన శుక్రవారం తిరుమలలో పాలక మండలి భేటీ అయ్యింది. ఇతర రాష్ట్రాలకు చెందిన ఇద్దరు ముగ్గురు సభ్యులు మినహా మిగిలిన సభ్యులు... ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఇతర అధికారులు ఈ భేటీకి హాజరయ్యారు. సీఎం ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ భేటీ కూడా 'అధికారులు వర్సెస్ పాలకమండలి'గా మారింది. సమావేశ ప్రారంభంలోనే ఛైర్మన్ నాయుడు టీటీడీ అధికారుల తీరుపై తన అసంతృప్తి వ్యక్తం చేశారు. 'అధికారులు తమ ఇష్టానుసారం పనిచేస్తున్నారు.

పాలక మండలి ఛైర్మన్‌కుగానీ, సభ్యులకుగానీ ఏ సమాచారం ఇవ్వడం లేదు. కలుపుకొని పోవడం లేదు. తిరుపతిలో కేవలం రెండు మూడు వేల మందిని ఒక పద్ధతి ప్రకారం నిలబెట్టి టోకెన్లు ఇవ్వలేకపోయాం. ఇంతకంటే ఎక్కువమంది జనం హాజరైన కార్యక్రమాలను నిర్వహించిన అనుభవం ఉన్నవాళ్లమే. కానీ, ఆ అనుభవాన్ని ఉపయోగించుకోలేదు. ఇప్పటికైనా అధికారులు మారాలి" అని బీఆర్ నాయుడు అన్నారు. ఆ తర్వాత వరుసగా పాలక మండలి సభ్యులు భాను ప్రకాశ్ రెడ్డి, పనబాక లక్ష్మి, జ్యోతుల నెహ్రూ, ఎంఎస్ రాజు, ఆనంద సాయి, మహేందర్ రెడ్డి తదితరులు కూడా ఈవో వ్యవహార శైలిపై ధ్వజమెత్తారు. 'జరిగిన సంఘటనలో మన పొరపాట్లు ఉన్నాయి. ఆత్మ విమర్శ చేసుకోకపోతే ఇవి ఇంకా కొనసాగుతాయి. ఎక్కడ పొరపాటు జరిగిందో చర్చించి... ఎవరి వల్ల అవి జరిగాయో నిర్దిష్టంగా తేల్చితే అవి ఆగుతాయి' అని భాను ప్రకాశ్ రెడ్డి అన్నారు. అయితే... అవన్నీ ఇప్పుడు వద్దని, తర్వాత మాట్లాడుకొందామని ఈవో అన్నారు. 'ఫర్వాలేదు. మాట్లాడనివ్వండి' అని ఛైర్మన్ చెప్పారు. 'ఎందుకు మాట్లాడ కూడదు?' అని భాను ప్రకాశ్ కూడా స్వరం రెట్టించారు. జరిగిన విషాదంపై కనీసం ఇంట్లో భార్యాబిడ్డలకు కూడా సమాధానం చెప్పుకోలేకపోతున్నామన్నారు. 'తమాషాలు చేస్తున్నారు' అని అధికారులను ఉద్దేశించి వ్యాఖ్యానించినప్పుడు ఈవో దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అటువంటి మాటలు మాట్లాడవద్దని గట్టిగా చెప్పారు. తొక్కిసలాటలో చనిపోయిన ఒక మహిళకు ఉన్న ఇద్దరు పిల్లల చదువు బాధ్యతను టీటీడీ తీసుకుంటుందని ప్రకటిద్దామని భాను ప్రకాశ్ రెడ్డి ప్రతిపాదించినప్పుడు... ఈ ప్రకటనలు ఇప్పుడు వద్దని, అన్నీ చూసి తర్వాత చెబుదామని ఈవో అన్నారు. దీనిపైనా కొంత వాదోపవాదాలు జరిగాయి.

**ఎంఎస్ రాజు ధ్వజం..**

అధికారులు తీసుకునే తప్పుడు నిర?యాలకు తాము రాజకీయంగా మూల్యం చెల్లించాల్సి వస్తుందని బోర్డు సభ్యుడు, టీడీపీ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అన్నారు. అధికారులు ఎక్కడైనా ఉద్యోగాలు చేసుకుంటారని... ప్రజా క్షేత్రంలో తాము సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుందని గుర్తుంచుకోవాలని సూచించారు. "పాలక మండలి సభ్యులకు అధికారులు కనీస గౌరవం ఇవ్వడం లేదు. మమ్మల్ని తిరుమలలో గదులు అమ్ముకొనే వారిని చూసినట్లు చూస్తున్నారు. మా ఫోన్లు తీయరు. ఏం జరుగుతోందో... ఏ నిర?యాలు తీసుకున్నారో మాకు చెప్పరు. పాలక మండలి ఎందుకు ఉందో మాకు అర్థం కావడం లేదు" అని ఆయన ధ్వజమెత్తారు. వైకుంఠ ఏకాదశికి భక్తులు భారీగా వస్తారని అందరికీ తెలిసిందేనని... ఈ విషయంలో అధికారుల ప్రణాళిక ఏమిటో, దీనిని ఏ రకంగా నిర్వహించదల్చుకున్నారో తమకు సమాచారం లేదని ఒక సభ్యుడు చెప్పారు. పాలక మండలిని కలుపుకొని పనిచేయడానికి అధికారులు కనీస శ్రద్ధ చూపించలేదని, అధికారం మొత్తం తమ గుప్పిట్లో ఉందని ప్రదర్శించుకొనే తత్వమే వారిలో కనిపిస్తోందని మరో సభ్యుడు ఆరోపించారు. అధికారులు పనిచేయడానికి పాలక మండలి అడ్డంగా ఉందని భావిస్తే ప్రభుత్వానికి చెప్పి తమను తొలగించినా తాము బాధపడబోమని, ఉన్నప్పుడు మాత్రం కలుపుకొని వెళ్లాలని మరో సభ్యుడు వ్యాఖ్యానించారు. పాలక మండలి సభ్యుల విమర్శలను ఈవో సహా అధికారులంతా మౌనంగా విన్నారు. అవసరం అయిన చోట మాత్రమే తమ అభిప్రాయం చెప్పారు. ప్రస్తుత పాలక మండలి ఏర్పాటైన తర్వాత అధికారుల వ్యవహార శైలిపై ఇంత స్థాయిలో చర్చ జరగడం ఇదే మొదటిసారి అని అంటున్నారు

## మన్మోహన్: కాంతులు, కళంకాలు

'చరిత్ర తీర్పు తనపై చాలా ఉదారంగా ఉంటుందని' ఇటీవల కీర్తిశేషుడు అయిన డాక్టర్ మన్మోహన్ సింగ్ 2014లో ప్రధానమంత్రిగా తన చివరి పత్రికా గోష్ఠిలో ఉద్ఘాటించారు. ఆయన ఆత్మవిశ్వాసపూరిత వ్యాఖ్యను, అప్పట్లో మీడియా తన పట్ల వ్యవహరిస్తున్న తీరుపై ఒక పరోక్ష ఆక్షేపణగా అర్థం చేసుకోవచ్చు. మరి ఇప్పుడు అదే మీడియా మన్మోహన్ కీర్తిగానం బ్రహ్మాండంగా చేస్తోంది. వివిధ పత్రికలు, పలువురు ప్రముఖులు దివంగత ప్రధానమంత్రికి అర్పించిన నివాళులు, చేసిన ప్రశంసలు చరిత్రకారుడు అయిన ఈ వ్యాసకర్తను చకితుడిని చేశాయి. ఆ పొగడ్తలు పూర్తిగా యోగ్యమైనవేనా? వాటిలో సత్యాసత్యాలు ఏమిటి? అన్న ప్రశ్నలను లేవనెత్తాయి. మన్మోహన్ నిజంగానే విజ్ఞుడా? సర్వజ్ఞుడా? ఉత్తమ రాజనీతిజ్ఞుడా? మన్మోహన్ సింగ్ తన సుదీర్ఘ జీవితాన్ని ఒక విద్వజ్ఞుడుగా, ప్రభుత్వంలో ఒక ఆర్థికవేత్తగా, ఒక రాజకీయవేత్తగా గడిపారు. మరణానంతరం ఆయన గురించి వెల్లువెత్తిన ప్రశంసల్లో అత్యధిక భాగం ప్రభుత్వ ఆర్థికవేత్తగా ఉన్న దశపైనే కేంద్రీకృతమయ్యాయి. ముఖ్యంగా కేంద్ర ఆర్థికమంత్రిగా ఆయన నిరుపమాన సేవల గురించి అవి విపులంగా పేర్కొన్నాయి. నిజమే, లైసెన్స్%--% పర్మిట్%--% కోటా రాజ్‌ను కూల్చివేయడంలో మన్మోహన్ కీలకపాత్ర వహించారు. రాజ్యవ్యవస్థ శృంఖలాల నుంచి భారత ఆర్థిక వ్యవస్థను విముక్తం చేశారు దరిమిలా మూడు దశాబ్దాలుగా ఆర్థికాభివృద్ధి సుస్థిరంగా సాగుతోందిబీ పరిశ్రమల వ్యవస్థాపనా సామర్థ్యం ఇతోధికంగా పెరిగిందిబీ కోట్లాది ప్రజలు పేదరికం కోరల నుంచి బయటపడ్డారు. ఇది నిజంగా విశేష ప్రగతే. మన్మోహన్ దార్శనికత వల్లే అది సాధ్యమయిందని సరిగానే ఆయన్ను ప్రస్తుతిస్తున్నారు.



అయితే మన్మోహన్ సాధించిన ఈ బృహత్ విజయం వెనుక ఆయనకు అప్పటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు అందించిన అచంచల తోడ్పాటు ఉందన్న విషయాన్ని ఎవరూ విస్మరించకూడదు. పార్లమెంటుకు ప్రజలు ఎన్నుకోని ఆర్థికవేత్తను కేబినెట్ మంత్రిగా నియమించిన ఘనత నిస్సందేహంగా పీవీదే. ప్రతిపక్షాల నుంచి, సొంత పార్టీలోని వ్యతిరేకుల నుంచి ఎదురైన కష్టనష్టాలను పీవీ మద్దతుతో మన్మోహన్ అధిగమించారు. మన్మోహన్‌తో కలిసి లేదా ఆయన మార్గదర్శకత్వంలో ప్రతిభావంతులు అయిన కొంతమంది ఆర్థికవేత్తలు, సివిల్ సర్వీస్ అధికారులు మన ఆర్థిక వ్యవస్థలో మౌలిక మార్పులు సాధించారు. మన్మోహన్ సింగ్ యాదృచ్ఛికంగా ఆర్థికమంత్రి అయ్యారు. 1991లో రాజీవ్ హత్యానంతరం పీవీ ప్రధానమంత్రి అయ్యారు. విదేశీ మారక ద్రవ్య నిల్వలు పూర్తిగా అడుగంటిపోయాయి. ఆ క్లిష్ట పరిస్థితి నుంచి దేశాన్ని గట్టెక్కించేందుకు పీవీ తొలుత రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ ఐ.జి.పటేల్‌ను ఆర్థికమంత్రిగా నియమించేందుకు సంకల్పించారు. అయితే పటేల్ అందుకు నిరాకరించడంతో ఆర్థికమంత్రి అయ్యే అవకాశం మన్మోహన్‌కు లభించింది. విద్వజ్ఞుడుగా మన్మోహన్ ప్రత్యేకతలు పూర్తిగా ఆయన సొంతం. మన్మోహన్ సాధించిన విజయాల ప్రాముఖ్యతను గుర్తించేందుకు కేంబ్రిడ్జిలో ఆయన సమకాలికులు అయిన అమర్త్యసేన్, జగదీష్ భగవతి మేధో విజయాలతో వాటి తారతమ్యాలను చూడాలి. సేన్, భగవతి కులీన విద్వత్ కుటుంబాలలో జన్మించారు. సేన్ కుటుంబం రవీంద్రనాథ్ టాగోర్‌కు సన్నిహితులైన విద్వజ్ఞుల కుటుంబం నుంచి వచ్చారు. సేన్‌కు 'అమర్త్య' అని నామకరణం చేసింది కూడా టాగోరే కావడం విశేషం. భగవతి ఒక హైకోర్టు న్యాయమూర్తి కుమారుడు.

# నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలి




టీడీఆర్ బాండ్లలో డబ్బులు తీసుకుంది ఒకరు... నష్టపోయింది ఇంకొకరని చంద్రబాబు చెప్పారు. దీన్ని కూడా గత పాలకులు అక్రమాలకు వాడుకున్నారని... అవినీతికి పాల్పడ్డవారిని వదలిపెట్టబోమని... అమాయకుల్ని కాపాడతామని తెలిపారు. అమరావతి పనులను రూ.50 వేల కోట్లతో ప్రారంభిస్తామని చెప్పారు. రియల్ ఎస్టేట్ ఎక్కడ బాగుంటుందో అక్కడ సంపద సృష్టి జరుగుతుంది అన్నారు.

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు కన్నా పెద్దగా అమరావతి చుట్టూ 183 కి.మీ మేర రింగ్ రోడ్డుకు ప్లాన్ సిద్ధం చేశామని... అది పూర్తయితే గుంటూరు-అమరావతి పట్టణాలు కలిసిపోతాయని తెలిపారు. దేశంలో అమరావతి లాంటి నగరం మరొకటి రాదని... కొత్త నగరాన్ని బెస్ట్ మోడల్ సిటీగా నిర్మిస్తామని చెప్పారు. ఒక్క అమరావతినే కాదు విశాఖ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, తిరుపతి లాంటి పట్టణాలను కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## పిఠాపురంలో మినీ గోకులాలు ప్రారంభించిన పవన్ కళ్యాణ్

ఇదే వేదిక నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన 12,500 మినీ గోకులం షెడ్లను లాంఛనంగా ప్రారంభించారు. అతి తక్కువ సమయంలో భారీ సంఖ్యలో గోకులాల నిర్మాణం పూర్తి చేసి రికార్డు సృష్టించారు. కొబ్బరికాయ కొట్టి శాస్త్రోక్తంగా కుమారపురం మినీ గోకులాన్ని ప్రారంభించిన పవన్ కళ్యాణ్ గారు గోమాతను పూజించి, పశుగ్రాసాన్ని అందించారు. అనంతరం గోకులం నిర్మాణ శైలిని పరిశీలించారు. గోకులం షెడ్లలో ఏర్పాటు చేస్తున్న మౌలిక వసతులను పశుసంవర్ధక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు అందిస్తున్న సదుపాయాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. పశువులకు అందిస్తున్న దాణా, అందుబాటులో ఉన్న పశుగ్రాసం వంగడాలు, పశుగణాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ఈ చిత్ర ప్రదర్శన ద్వారా క్షుణ్నంగా అధ్యయనం చేశారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో పిఠాపురం నియోజకవర్గం పరిధిలో ఇప్పటి వరకు పూర్తి చేసిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన పోస్టర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష? తేజ, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, పౌరసరఫరాల కార్పోరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, ఏపీ టిడ్కో ఛైర్మన్ శ్రీ వేములపాటి అజయ కుమార్, కౌడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి, పిఠాపురం నియోజకవర్గం జనసేన, టీడీపీ, బీజేపీ ఇంఛార్జులు మర్రెడ్డి శ్రీనివాస్,ఎస్వీఎస్ఎన్ వర్మ, కృష?ంరాజు ఇతర ఉన్నతాధికారులు,

## 'సంక్రాంతి' నిలువు దోపిడీ..

ఆర్టీసీ బస్సులు సరిపడా లేకపోవడంతో ప్రైవేటు ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్న వారు నిండా మునుగుతున్నారు. సాధారణ రోజుల్లో కేటగిరీని బట్టి రూ. 1200 నుంచి రూ. 3,500 ఉండే చార్జీలు ప్రస్తుతం రూ. 2,500 నుంచి రూ. 7 వేల వరకు పలుకుతున్నాయి. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే ఏసీ స్లీపర్ బస్సులో రూ. 4,239 నుంచి రూ. 6,239 వరకు వసూలు చేస్తున్నారు. అదే సాధారణ రోజుల్లో ఏసీ బస్సులో సీటర్ ధర గరిష'ంగా రూ. 1,849 ఉండగా ప్రస్తుతం రూ. 5,649 వరకు వసూలు చేస్తున్నారు. వోల్వోలాంటి బస్సుల్లో అయితే ఇది రూ. 6,609గా ఉంది. అదే విజయవాడకు అయితే గరిష'ంగా రూ.3,599 వరకు తీసుకుంటున్నారు. మరోవైపు, ఆర్టీసీ బస్సుల్లోనూ అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారు. ఏపీ, తెలంగాణలోని పలు ప్రాంతాలకు తెలంగాణ ఆర్టీసీ 6,432 ప్రత్యేక బస్సులు నడుపుతోంది. వీటిలో 50 శాతం అదనపు చార్జీలను వసూలు చేస్తోంది. సాధారణ రోజుల్లో ఏసీ స్లీపర్ బస్సుల్లో హైదరాబాద్ నుంచి విజయవాడకు గరిష'ంగా రూ. 700 ఉండగా ప్రస్తుతం రూ. 1,050 తీసుకుంటున్నారు. లహరి ఏసీ బస్సుల్లో ఈ ధర రూ. 2,310గా ఉంది

## త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్యగణనకు శ్రీకారం: మంత్రి నారా లోకేశ్

కల్పిస్తున్నామని, ఆ మోడల్‌ను నమూనాగా తీసుకొని ఓం క్యాప్ ద్వారా యువతకు విదేశాల్లో ఉద్యోగాలు కల్పించేలా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కేవలం అరబ్ దేశాల్లో మాత్రమే కాకుండా యూరోపియన్, సౌత్ ఈస్ట్ ఏషియా దేశాల్లో స్కిల్డ్ వర్కర్లకు డిమాండ్ ఉందని, ఆయా దేశాల్లో అవసరాన్ని బట్టి స్థానికంగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహించినట్లయితే సుమారు 2లక్షలమంది వరకు విదేశాల్లో ఉద్యోగావకాశాలు కల్పించవచ్చని అన్నారు. ఇందుకోసం వివిధ ప్రభుత్వ కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు జర్మన్, జపనీస్ వంటి భాషలను కూడా నేర్పించాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్, ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని అంతర్జాతీయస్థాయి డిమాండ్‌కు అనుగుణంగా యువతను తీర్చిదిద్దాలని సూచించారు. స్కిల్ సెన్సస్ పూర్తయ్యాక యువతను వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ తీసుకునేలా చైతన్యపరచాలని అన్నారు.

రాష్ట్రంలో ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యాన్ని చేరుకోవడంతో పాటు పేద, మధ్యతరగతి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే స్కిల్ సెన్సస్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. స్కిల్ సెన్సస్ డాటా సమీకృతం చేసే సమయంలో సీడాప్, ఏపీఎస్ఎస్‌డీసీ, నాప్ డాటా డబ్లింగ్ కాకుండా చూసుకోవాలని మంత్రి లోకేశ్ అన్నారు. ఈ సమావేశంలో స్కిల్ డెవలప్ మెంట్ కార్యదర్శి కోన శశిధర్, స్కిల్ డెవలప్‌మెంట్ ఎంపీ గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు

ఈ కేసులో ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. 2023 మార్చిలో లండన్‌లో వీరసావర్కర్‌ను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యల మీద సావర్కర్ మనవడు సత్యకి సావర్కర్ పుణేలోని కోర్టులో పరువు నష్టం కేసు వేశారు.ఈ కేసుకు సంబంధించి ఈరోజు రాహుల్ గాంధీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. ఆయనకు రూ.25 వేల పూచీకత్తు బాండ్‌పై ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రాహుల్ గాంధీకి పూచీకత్తుగా కాంగ్రెస్ సీనియర్ నేత మోహన్ కోర్టుకు హాజరయ్యారు.



# వైకుంఠ ఏకాదశి విశిష్టత.

మంత్రాలయం ప్రతినిధి. జనవరి 10 .పల్లె వెలుగు :వైకుంఠ ఏకాదశి రోజున దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు. ఆధ్యాత్మికవేత్తలు, ఆస్తికులు సముద్రాల్లోను, పుణ్యనదుల్లోను పవిత్ర స్నానం ఆచరించడం మే కాకుండా ఉపవాసాలు చేసి, జాగారణ ఉంటూ, నియమనిష్టలతో పూజాదికాలు చేసి తమ భక్తి ప్రతిపత్తులను చాటుకుంటారు. దేశ వ్యాప్తంగా ఉన్న సుమారు 365 వైష?వాలయాల్లో దాదాపు ఒకే సమయంలో, ఒకే విధమైన పూజాదికాలు అత్యంత వైభవంగా జరగటం విశేషం. తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో కూడా ఇదే మాదిరిగా వైకుంఠ ద్వార ప్రవేశం, తదనంతరం దైవదర్శనం అనుమతిస్తారు. ఈ ఏకాదశికి ముందురోజు అనగా దశమి నాటి రాత్రి ఏకాంత సేవాభావంతో రూం బంగారు వాకిలి మూసివేస్తారు. ఈరోజు శ్రీమహా మహావిష?వు గరుడ వాహనుడై మూడుకోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడు. కనుక దినికిముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సరిసమానమైన పవిత్రతను సంతరించు కున్నందువల్ల దీన్ని ముక్కోటి ఏకాదశి అంటారని కూడా




చెబుతారు. ముక్కోటి ఏకాదశినాడే పాలకడలి నుంచి అమ ృతం పుట్టిందంటారు. మహాభారత యుద్ధంలో భగవద్గీతను క ృష?డు అర్ధనుడికి ఇదే రోజున ఉపదేశించాడని కూడా భక్తుల విశ్వాసం. ఈ ముక్కోటి నాడు విష?మూర్తిని నియమనిష్ట లతో పూజ చేసినవారికి పుణ్య ఫలంతోపాటు కార్యసిద్ధి కలుగుతుందని, వైకుంఠ ఏకాదశి రోజున నిష్టనియమాలతో వ్రతమాచరించే వారికి మరో జన్మంటూ ఉండదని పురాణాలు చెబుతున్నాయి. శేషతల్పం మీద పయనించే విష?మూర్తిని దర్శించు కోవడానికి వైకుంఠానికి తరలి వెళ్ళే ముక్కోటి దేవతలతో కలిసి స్వామి ముక్కోటి దేవతలతో భూలోకానికి వచ్చే శుభసందరరే వైకుంఠ ఏకాదశి. పరమపవిత్రమైన ఈ రోజున ఉత్తరద్వారం నుంచి స్వామిని దర్శించుకుంటే జన్మజన్మల పాపాలు తొలగి పోయి పుణ్యలోకాలు ప్రాప్తిస్తాయని ప్రతీతి. ముక్కోటి



ఏకాదశి రోజున విష?దర్శనం తర్వాత పూజచేసి ఉపవాసం ఉంటే అఖండ ఐశ్వర్యం సిద్ధిస్తుందటారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందరరేగా ఆ పర్వదినం గురించి... ముక్కోటినాడు చేసే విష?పూజ, గీతాపారాయణం, గోవిందనామ స్మరణం, పురాణం శ్రవణం మోక్షప్రాప్తి కలిగిస్తాయి. లేదా ఓం నమోనారాయణాయ అనే అష్టాక్షరి మంత్రాన్ని 108 సార్లు జపించడం ద్వారా భక్తులు అనుకొన్న కార్యాలు దిగ్విజయంగా పూర్తి అవుతాయి. ఏకాదశి రోజున దేశవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులు , ఆధ్యాత్మికవేత్తలు, ఆస్తికులు సముద్రాల్లోనూ, పుణ్యనదుల్లోను పవిత్ర స్నానాలు పవిత్ర స్నానాలు చేస్తారు. అంతే కాకుండా ఉపవాసాలు చేసి, జాగారం ఉంటూ నియమ నిష్టతలతో పూజాదికాలు చేసి తమ భక్తిప్రపత్తులను చాటుకుంటారు. మంత్రాలయంలో పాత ఊరులో ఉన్న శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో స్వామి దర్శనం నిమిత్తం ప్రత్యేకంగా ఉత్తర ద్వారం ఏర్పాటు చేశారు. స్వామి దర్శనార్థం భారీగా భక్తులు ఆలయానికిపోటెత్తారు.

# ఎస్సీ, ఎస్టీ డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ముద్దం నాగ నవీన్ నియామకం



నంద్యాల ప్రతినిధి :-జనవరి 11 పల్లె వెలుగు నంద్యాల జిల్లా ఎల్. ఎస్సీ, ఎస్టీ డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ లో నంద్యాల పట్టణం 19 వ వార్డుకు చెందిన ప్రముఖ విద్యార్థి , యువజన ప్రజాసంఘాల నాయకులు ముద్దం నాగ నవీన్ సభ్యుడిగా నియామకం అయ్యారు, గత 15 సంవత్సరాలుగా ప్రజా సేవలో , బడుగు బలహీనులకు , అణగారిన దళిత వర్గాలకు అయన చేస్తున్న సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయనను నియమించడం పట్ల జిల్లా వ్యాప్తంగా విద్యార్థి , యువజన , ప్రజాసంఘాల నాయకులు హర్షము వ్యక్తం చేశారు.

# పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలి

## నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు



కర్నూలు పల్లె వెలుగు నగరంలో ప్రతి వీధిన పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం తెల్లవారుజామున బళ్ళారి చౌరస్తా, నరసింహా రెడ్డి నగర్, రోజ స్ట్రీట్, పాత ఈద్గా, సంపత్ నగర్, గాంధీ నగర్, పాత కంట్రోల్ రూం, తదితర ప్రాంతాల్లో కమిషనర్ విస ృతంగా పర్యటించి, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. నగరంలో ప్రతి వీధిన చివరి వరకు పారిశుద్ధ్య పనులను చేపట్టాలని, ప్రతి రెండు వారాలకు ఒకసారి తప్పనిసరిగా పూడికతీత పనులు చేపట్టాలని కమిషనర్ పారిశుద్ధ్య తనిఖీదారులకు సూచించారు. పూడికతీత పనుల అనంతరం వాటి వ్యర్థాలను ఎప్పటికప్పుడు డంప్ యార్డుకు తరలించాలని, ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. పారిశుద్ధ్య పనులు నిర్వహించే క్రమంలో ఏవైనా సమస్యలు ఉంటే ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాల అధికారులతో సమన్వయం చేసుకోవాలని, పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత తనిఖీదారుడిదే బాధ్యతన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య తనిఖీదారులు ముంతాజ్ వలి, మునిస్వామి, అనిల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# అత్యంత వైభవో పేతంగా ముక్కోటి ఏకాదశి మహొూత్సవములు.



**శ్రీ మద్దులేటీ స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రములు సమర్పించిన ఉపకమిషనర్ దేవస్థానం ఈఓ ఎం. రామాంజనేయులు.**

**ముక్కోటి ఏకాదశి వేడుకలలో పాల్గొని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న కోట్ల రాఘవేంద్రా రెడ్డి మరియు కోట్ల కుటుంబ సభ్యులు.**

**శ్రీ స్వామి అమ్మ వార్లను దర్శించుకున్న ధర్మ వరం మన్నే గౌతమ్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు.**

**ఉత్తర ద్వారం ద్వారా శ్రీ మద్దులేటీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న అశేష జన వాహిణి.**

బేతంచెర్ల జనవరి 10పల్లె వెలుగు

బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసి ఉన్న ప్రముఖ వైష?వ క్షేత్ర మైన శ్రీ మద్దు లేటీ నరసింహ స్వామి, అమ్మవార్లను శుక్రవారం నాడు ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని, శ్రీ స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా ఉప కమిషనర్, శ్రీ మద్దులేటీ నరసింహస్వామి అమ్మ వార్లకు పట్టు వస్త్రములు సమర్పించారు. ముక్కోటి ఏకాదశి శుక్రవారం నాడు ఉత్తర ద్వార దర్శనం ద్వారా, శ్రీ మద్దులేటీ స్వామిని భారీ జన సందోహం నడుమ కోట్ల రాఘవేంద్రారెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు స్వామి అమ్మ వార్లను ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకున్నారు. స్వామి అమ్మ వార్లకు ప్రత్యేకపూజలు చేశారు. అలాగే శ్రీ స్వామి అమ్మ వార్లను ధర్మ వరం మన్నే గౌతమ్ రెడ్డి, మరియు వారి కుటుంబ సభ్యులుఉత్తరం ద్వార దర్శనం చేసుకొని, శ్రీ స్వామి అమ్మ వార్లకు పూజలు నిర్వహించారు.ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగ కుండా, బేతంచెర్ల సీఐ వెంకటేశ్వర రావు ఎస్ఈ రమేష్ బాబులు గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.అంగ రంగ వైభవంగా స్వామి అమ్మ వార్లను అలంకరించి,శాస్త్రోత్రంగా,వేద పండితులు శ్రీ స్వామి అమ్మవార్లకు విశేష పూజలు గావించారు.ఈముక్కోటి ఏకాదశి మహొూత్సవ



వేడుకలలో,ఉన్నత స్థాయి అధికారులు,ప్రముఖులు మరియు ఉన్నం ఎల్ల నాగయ్య, సోమ శేఖర్ రెడ్డి, ఆనందరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, దేవ స్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# వైకుంఠ ఏకాదశి సందరరేగా పాండురంగ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన ఎం.పి బస్తిపాటి నాగరాజు దంపతులు



కర్నూలు పల్లె వెలుగు ...వైకుంఠ ఏకాదశి ని పురస్కరించుకుని కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలోని పాండురంగ స్వామిని ఎం.పి బస్తిపాటి నాగరాజు దంపతులు దర్శించుకున్నారు.. దర్శనం నిమిత్తం ఆలయానికి చేరుకున్న ఎం.పి దంపతులకు మేళతాలలతో స్వాగతం పలికారు.. అనంతరం వారు పాండురంగ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.. ఈ సంధరరేగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని దేవున్ని ప్రార్థించినట్లు తెలిపారు..

# చదువుతోనే ఉన్నత శిఖరాలు అందుకోగలం

## ఎం.పి బస్తిపాటి నాగరాజు



కర్నూలుపల్లె వెలుగు....చదువుతోనే ఉన్నత శిఖరాలను అందుకోగలరని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. నగరంలోని కే.వి.ఆర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, బీ.క్యాంప్ లోని ప్రభుత్వ ఓకేషనల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కళాశాలల వార్షికోత్సవ దినోత్సవ కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు...ఈ సంధరరేగా ఎం.పి మాట్లాడుతూ తాను ప్రభుత్వ కళాశాలలోనే చదువుకున్నాని , ప్రభుత్వ కళాశాలల్లోని సమస్యలు తెలుసన్నారు..గవర్నమెంట్ స్కూల్స్, కాలేజిలలో చదువుకునే విద్యార్థులలో ఏదైన సాధించాలన్న కసి, పట్టుదల ఎక్కువగా ఉంటుందన్నారు...ఇక తనకు వచ్చే ఎం.పి నిధుల తో ప్రభుత్వ కళాశాలలను అభివ ృద్ధి చేస్తానన్న ఎం.పి నాగరాజు.. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు , ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని, చదువుతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందన్న విషయాన్ని ప్రతి ఒక్క విద్యార్థి గుర్తించుకోవాలన్నారు...




# సామాజిక బాధ్యతను గుర్తుచేసి, పురోభివృద్ధికి దోహదపడేవే పండుగలు

## డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.

## ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు



జూపాడు బంగ్లా జనవరి 10 పల్లె వెలుగు సామాజిక బాధ్యతను గుర్తుచేసి, పురోభివ ృద్ధికి దోహదపడేవే పండుగలు అని, పండుగల వెనుక ఉన్న పరమార్థాన్ని తెలుసుకోవాలని , అప్పుడే భారతీయ సంస్క ృతియొక్క ఔన్నత్యాన్ని తెలుసుకోవచ్చని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, జూపాడుబంగ్లా మండలం, పారుమంచాల గ్రామంలోని శ్రీ రామాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్క ృతిక కార్యక్రమాల ముగింపు సందరరేగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందరరేగా నిర్వహించిన కార్యక్రమంలో వారు ప్రవచించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం భగవద్గీతలపై తితిదే ధర్మాచార్యులు ఆమంచి వేంకటేశ్వర్లు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ రామాలయం కమిటీ అధ్యక్షులు లోకేశ్వర రెడ్డి, భజన మండలి అధ్యక్షులు మండ్ల రాముడు, ధర్మ ప్రచార మండలి సభ్యులు పి.రామచంద్రుడు, శివశంకర్ రెడ్డి, భజన మండలి సభ్యులు పి.శివారెడ్డి, పాపయ్యాచారి, ఎస్.వెంకటస్వామి, జనార్ధన రెడ్డి, డోలక్ మాష్టరు డి.బాబు, ఎన్.ఆంజనేయులు, ఒ.వెంకటరమణ, తెలుగు వెంకటేశ్వర్లు, సి.రాము, సి.శేఖర్, ఎం.పవన్ కుమార్, జి.పుల్లయ్య, కె.మహేశ్, తోట రమేశ్, సురేందర్ రెడ్డి, శివ, పి.చిన్న స్వాములుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆప్కో చేనేత వస్త్ర దుకాణాన్ని సందర్శించిన మంత్రి సవిత, ఎం.పి నాగరాజు

కర్నూలు పల్లె వెలుగు . ...చేనేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం క ృషి చేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత శాఖ మంత్రి సవిత, కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. నగరంలో ని అబ్దుల్ ఖాన్ ఎస్టేట్ లో ఆప్కో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చేనేత వస్త్ర దుకాణాన్ని మంత్రి, అయిన ఎం.పి సందర్శించారు.. ఈ సందరరేగా చేనేత వస్త్రాలను పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.. ఎం.పి నాగరాజు వస్త్రాలను కొనుగోలు చేయగా మంత్రి సవిత అందజేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి నేతన్నలను ఆదుకోవాలని కోరారు..



# కోడిపందేలు నిర్వహించాలంటే భయపడేలా చర్యలు ఉండాలి..

**కోడిపందేలు, జూదం, గుండాటలపై ఉక్కుపాదం..**
**నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు..**
**కోడిపందేలకోసం సిద్ధం చేసిన మైదానాలను ట్రాక్టర్లు, జేసిబిలు ద్వారా తొలగించాలి..**
**డివిజనల్, మండలస్థాయిలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు..**
**అధికారులతో నిర్వహించిన వీడియో కానారేన్స్ లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. పి.ఎస్ కిషోర్.**



ఏలూరు చీఫ్ బ్యూరో, జనవరి,10 పల్లె వెలుగు జిల్లాలో ఎక్కడైనా కోడిపందేలు నిర్వహించాలంటే భయపడేలా అధికారుల చర్యలు ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా, మండలస్థాయి అధికారులు, పోలీసు,ఎక్సైజ్ తదితర శాఖల అధికారులతో స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా ఎస్పీ కె.పి.ఎస్ కిషోర్ తో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వీడియో కానారేన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కోడిపందేలు, జూదం, గుండాట, మద్యం అక్రమ రవాణాపై నిరంతర గట్టి నిఘా ఉంచాలన్నారు.

కోడిపందేలు ఆడటం, నిర్వహించడం చట్టరీత్యా నేరమన్నారు. జిల్లాలోని డిఎస్పీలు, ఎస్ హెచ్ఓలతో సమన్వయంతో పర్యవేక్షించడానికి సబ్ కలెక్టర్, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహాశీల్దార్లు వారి సంబంధిత కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కోడిపందేలు, జూద క్రీడల వంటి వాటిజోలికి ముఖ్యంగా యువత వెళ్లకుండా గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో సాంప్రదాయ క్రీడలు , కబాడీ, వాలీబాల్, క్రికెట్ తదితర పోటీలు నిర్వహించాలని పేర్కొన్నారు. రంగోలి తదితర కార్యక్రమాలు కూడా నిర్వహించేలా చూడాలన్నారు.కోడిపందేల నిర్వహకులపై ప్రత్యేక ద ృష్టిసారించాలన్నారు. అదే విధంగా ఎ.పి. గాంబ్లింగ్ యాక్ట్ 1974 సెక్షన్-3(1), సెక్షన్-9(2) కోడిపందేలు నిర్వహించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గౌ. హైకోర్టు ఆదేశాలు మేరకు జిల్లాలో ఇప్పటికే మండలస్థాయిలో ఏర్పాటుచేసిన సంయుక్త తనిఖీ బ ృందాలు సమర్ధవంతంగా పనిచేయాలన్నారు. అన్ని గ్రామాలు పర్యటించి కోడిపందేలు నిర్వహణకు ప్రతిపాధించిన స్థలాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సెక్షన్-163 బిఎన్ఎస్ఎస్ కింద కోడిపందేలు కోసం సిద్ధం చేసిన మైదానాలను ట్రాక్టర్లు, జేసిబిలు ద్వారా తొలగించాలన్నారు.

కోడిపందేలు, జూదం, బెట్టింగ్, నిర్వహణ కోసం సేకరించిన ఏదైనా డబ్బును సంబంధిత వ్యక్తులనుండి సంయుక్త తనిఖీ బ ృందాలు స్వాధీనం చేసుకొనే అధికారం ఉందన్నారు. గ్రామస్థాయిలో కూడా పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటుచేయాలని తహాశీల్దార్లను ఆదేశించారు. ఏవైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలు గుర్తిస్తే కోడిపందేలు, జూదం, నిర్వహించే వ్యక్తులపై తక్షణమే ఎఫ్ఐఆర్ ఫైల్ చేయాలని మొబైల్ పోలీసు బ ృందానికి సూచించారు. కోడిపుంజుల కాళ్లకు కత్తులు, బ్లేడులు కట్టి ప్రదర్శించడం, గాలిలోకి విసిరివేయడం నిషేదమన్నారు. కోడిపందేలు, బెట్టింగ్ లను సమర్ధవంతంగా నిరోధించేందుకు గ్రామస్థాయిలో తహాశీల్దార్లు, ఎస్ హెచ్ఓలు సమావేశం నిర్వహించి 1960, 1974 చట్టాలయొక్క నిబంధనలను తెలియజేయాలన్నారు. అదే విధంగా ఈ విషయాలపై టాం టాం, పత్రికా ప్రకటన, బ్యానర్లు, ప్లెక్సీలు, గ్రామాల్లోని ప్రముఖ ప్రదేశాల్లో ప్రదర్శించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. కీలకప్రదేశాల్లో ప్రజల రాకపోకలను గుర్తించేందుకు నిఘా కేమేరాలతో చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని సామాజిక దురాచారాల ఆగడాలను నివారించేందుకు సున్నిత ప్రదేశాల్లో పోలీస్ పికెట్లు నిర్వహించాలన్నారు. సంక్రాంతి పండుగ నేపద్యంలో అక్రమ మద్యమ విక్రయాలను నియంత్రించేందుకు ఎక్సైజ్ శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో ఖాళీస్థలాలు, కోడిపందేలు కోసం సిద్ధంచేసిన మైదానాలను గుర్తించి స్వాధీనం చేసుకోవాలన్నారు. వ్యవసాయ క్షేత్రాలు, తోటలు, ఇతర బహిరంగ ప్రదేశాలు కోడిపందేలు, జూదాల నిర్వహణకు నిషిద్ధమన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత గ్రామ పంచాయితీల్లో తగిన నోటిఫికేషన్ జారీ చేయాలని పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. కోడిపందేలు నిర్వహించడం అటువంటి కార్యకలాపాలు ఏవైనా గమినించినట్లయితే పంచాయితీ కార్యదర్శి తప్పక చర్యలు తీసుకోవాలన్నారు. ప్లెక్సీలు ముద్రించే షాపుల వద్ద ఆకస్మిక తనిఖీలు చేసి ప్లేక్సీలను ముద్రించడం ద్వారా కోడిపందేలు, ఇతర చట్ట విరుద్ధ కార్యకలాపాలను ప్రచారం చేసే షాపులపై దాడులు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల మైదానాలను పర్యవేక్షిస్తూ అక్కడ ఎటువంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు తావులేకుండా చూడాలని డిఇఓకు ఆదేశించారు. జిల్లాలోవున్న అతిధిగ ృహాలు, హెూటళ్లు, లాడ్జిలను తనిఖీచేసి కోడిపందేలు, జూదం నిర్వహణకు సంబంధించి ఎవరైనా వ్యక్తులకు, నిర్వాహకులకు, నేరస్తులకు ఆశ్రయం ఇస్తున్నట్లు గుర్తిస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందజేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ నేపద్యంలో జిల్లాలోఎక్కడైనా కోడిపందేలు, పేకాటలు నిర్వహించినా, బెట్టింగులకు పాల్పడినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో ఇదే తరహాలో నేరాలకు పాల్పడి అరెస్టయిన వ్యక్తులను పోలీస్ స్టేషన్ కు పిలిచి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అయిన తహాశీల్దార్ వద్ద ముందస్తుగా బైండోవర్ చేయాలని సూచించారు. అప్పటికీ వారు పందేలుకు పాల్పడితే వారివద్దవున్న నగదును సీజ్ చేయడంతోపాటు వారిపై కేసు నమోదుచేయాలన్నారు. కోడిపందేలు, జూద క్రీడలకు ఆశ్రయం ఇచ్చే స్థల యజమానులను బాధ్యులను చేస్తూ వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. గౌ. హైకోర్టు ఉత్తర్వులు మేరకు ఏర్పాటు చేసిన సంయుక్త తనిఖీ బ ృందాలు గట్టిగా పనిచేసి ఎటువంటి సమస్యలు ఉత్పన్నంకాకుండా సమర్ధవంతంగా విధులు నిర్వహించాలన్నారు.

సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు , ఎస్ బి సిఐ మల్లేశ్వర రావు తదితరులు పాల్గొనగా ఆయా రెవిన్యూ డివిజన్ల నుంచి నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డిఓలు అచ్యుత అంబరీష్, ఎం.వి. రమణ, పలువురు డిఎస్పీలు, తహాశీల్దార్లు, ఎస్ హెచ్ఓలు తదితరులు హాజరయ్యారు.

# అపరాలు - తక్కువ కాలపరిమితి ఎక్కువ నికరాదాయం ఏఓ...





వెలుగోడు జనవరి 10 పల్లె వెలుగు మోత్కూరు మాధవరం గ్రామలలో రబిలో సాగుచేసిన మినము పంటను పరిశీలించిన ఏవో పవన్ కుమార్. వారు మాట్లాడుతూ.. తక్కువ పెట్టుబడితో స్వల్ప కాలంలో మంచి నికర ఆదాయం ఇచ్చే మినిమం పెసర అంటే అపరాలు, ఆరు తడి పంటలుగా పిలుచుకునే ఈ పంటల సాగు రైతులకు అన్ని విధాలా మేలు చేసేదే. ఇతర సంప్రదాయ పంటలతో పోల్చుకుంటే ప్రాణాధారమైన నీరు, ఎరువులు, పెట్టుబడి వ్యయం, సమయం అన్ని అపరాలకు తక్కువే అని ఏఓ తెలిపారు. పోషక విలువలు అమూల్యం, మాంసక ృత్తులు, కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు 20-25 శాతం సాధారణ ఆహార ధాన్యాల కన్నా ఎక్కువ కొలెస్ట్రాల్, గ్లైసిమిక్ ఇండెక్స్ (రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నిర?యించేది.) తక్కువ, ఈ పంటలు భూమిని సారవంతం చేస్తాయి. తక్కువ కాలపరిమితి కావడం వల్ల అంతర పంటలుగా పండించుకునే అవకాశాలు ఎక్కువ. అంతేకాకుండా ఈ పంటల సాగుతో లభించే నత్రజని తర్వాతి పంటలకు ముఖ్య పోషకంగా ఉంటుంది. సంప్రదాయ ఆహార ధాన్యాల పంటలతో పోల్చితే అపరాల పంటలకు నీరు, ఎరువులు, పెట్టుబడి, సమయం అన్ని తక్కువే.ఎకరం వరి పండించే నీటితో నాలుగు ఎకరాల్లో పప్పు ధాన్యాల పంటలు పండించవచ్చని శాస్త్రీయంగా నిరూపితమైంది. వర్షాధారంగానూ, వరి మాగాణుల్లో కూడా అపరాల పంటలను పండించవచ్చు. అలాగే మినుము, పెసర, కంది వంటి అపరాల సాగుతో రూపాయి పెట్టుబడికి రూ.1,62 లాభం పొందవచ్చు. అదే వరి విషయానికి వస్తే ఆ లాభం రూ.1.39 మాత్రమే. ఈ పంటల సాగుకు అపారఅవకాశాలు ఉన్నాయి, ఇటీవలి కాలంలో ఈ పంటల సాగు విస్తీర?ం పెరుగుతూ శాస్త్రీయ విధానాలుఅవలంబిస్తుండడంతో మంచి దిగుబడులువస్తున్నాయి. వికసిత ఆంధ్రప్రదేశ్-2047 లక్ష్యాల్లో భాగంగా రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ నికర ఆదాయం ఇచ్చే పంటల సాగును ప్రభుత్వం ఇతోధికంగా ప్రోత్సహిస్తుంది. అలాగే ప్రక ృతి వ్యవసాయ పద్ధతుల్లో కూడా అపరాల సాగులో అధిక దిగుబడులు సాధించవచ్చని ఏఓ పవన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో తో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది నాగలింగం పలువురు రైతులు పాల్గొన్నారు.

## నిర్మాణంలో ఉన్న బీరప్ప స్వామి దేవాలయాన్ని సందర్శించిన మంత్రి సవిత, ఎం.పి నాగరాజు

కర్నూలు పల్లె వెలుగు ...కర్నూలు లో నిర్మాణంలో ఉన్న బీరప్ప స్వామి దేవాలయాన్ని రాష్ట్ర బీ.సి సంక్షేమ, చేనేత శాఖ మంత్రి సవిత సందర్శించారు...కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుతో కలిసి వచ్చిన మంత్రి ఆలయ నిర్మాణానికి తనవంతు క ృషి చేస్తానని తెలిపారు. ఈ సంధర్భంగా దేవాలయ నిర్మాణానికి పదిలక్షల రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించిన ఎంపీ నాగరాజు వచ్చే కార్తీక మాసం లోపు ఆలయ నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు.



## పారిశుద్ధ్య కార్మికుల సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలి సిఐటియు.



బేతంచెర్ల జనవరి 10 పల్లె వెలుగు పారిశుధ్య కార్మికుల సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం నగర పంచాయతీ కార్యాలయం దగ్గర ఒకరోజు దీక్ష కార్యక్రమం సిఐటియు పట్టణ కార్యదర్శి సంజీవుడు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ దీక్షాలను ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భాస్కర్ ఆచారి,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య,సిఐటియు పట్టణ నాయకులు వై.బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందరరేగా దీక్షలో కూర్చున్నటువంటి మున్సిపల్ కార్మికులకు పూలమాల వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు,తమ సమస్యలను పరిష్కరించుకొనుటకు, ఒక్కరోజు దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.గత ఏడాది డిసెంబర్ నుండి 17 రోజులు సమ్మె చేసిన సందరరేగా,రాష్ట్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని, మున్సిపల్ కార్మికులు,ఇంజనీరింగ్ కార్మికులు, చాలిచాలనిజీతాలతోకుటుంబాలను పోషించుకుంటున్నారని వారికి కనీస వేతనం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.పెండింగ్లో ఉన్నటువంటి జీతాలను విడుదల చేయాలని, మరణించిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రిటర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని వారు కోరారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.



## హజరత్ సయ్యద్ షా బుఖారి బాబాదర్శించిన పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు



విజయవాడ చీఫ్ బ్యూరో జనవరి 10 పల్లె వెలుగు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిది, కొండపల్లి పట్టణ పరిధిలోని హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా దర్గా 428వ ఉరుసు మహెూత్సవ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు ముఖ్య అతిదిగా పాల్గొని దర్గాలో ప్రత్యేక చాదర్ సమర్పించి ప్రార్ధనలు నిర్వహించినారు.ఈ నేపథ్యంలో ఉరుసు మహెూత్సవ కమిటీ సభ్యులు నగర పోలీస్ కమీషనర్ గారిని సాదరంగా మేళ తాళాలతో ఆహ్వానించినారు, నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు దర్గాలో చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధన నిర్వహించారు. అనంతరం కొండపల్లి ఆస్థాన పీఠాధిపతి, షా బుఖారి బాబా నిత్యాన్నదాన నిర్వాహకులు అల్తాఫ్ బాబా గార్లు నగర పోలీస్ కమీషనర్ గారిని ఇస్లాం సంప్రదాయ ప్రకారం సన్మానించారు. ఈ సందరరేగా నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం ఉరుసు మహెూత్సవంలో పోలీస్ శాఖ తరపున చాదర్ సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని, ఆనవాయితీని కొనసాగిస్తూ తాను కూడా చాదర్ సమర్పించినట్లు తెలిపారు. ఉరుసు మహెూత్సవంలో పాల్గొనడం సంతోషకరమని, కుల మతాలకు అతీతంగా భక్తులు బాబావారిని సందర్శించటం మత సామరస్యానికి చిహ్నమని తెలిపారు.ఏర్పాట్లు పట్ల సంత ృప్తి వ్యక్తం చేశారు. గంధం సమర్పించే సమయంలో భక్తుల రద్దీ ద ృష్ట్యా ప్రత్యేక బందోబస్తు నిర్వహించాలని, అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులకు సూచించారు. ఇక్కడ నిత్యం జరిగే అన్నదాన కార్యక్రమం ఎంతో అభినందనీయమని ప్రశంసించారు. అనంతరం కొద్ది సేపు అన్నదాన కార్యక్రమంలో వడ్డన చేసారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ , పశ్చిమ జోన్ ఏ.డి.సి.పి. గుణ?ం రామక ృష? , పశ్చిమ ఏ.సి.పి. దుర్గారావు , ఇబ్రహీంపట్నం ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# వైష్ణవ దేవాలయాల్లో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు





**దొర్నిపాడు(జనవరి 10) పల్లె వెలుగు** దొర్నిపాడు మండలం లో గల వై ష? వదేవాలయలోభక్తుల. ఉత్త రాయన దర్శనం తో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు జరిగాయి. ఈ వేడుకలను ఆలయాల ఈవోలు వీరయ్య చంద్రుడు ల ఆధ్వర్యంలో దొర్నిపాడు లో గల భూదేవి"శ్రీదేవి. సమేత మాధవ స్వామి ఆలయం లో అదేవిధంగా త్యాగరాజు వేముల గ్రామంలో గలశ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం నందు ముక్కోటి ఏకాదశి వేడుకలతో పాటు కళ్యాణ మహోత్సవాలను ఆయా గ్రామాల పురోహితులు శ్రీనివాస్ శర్మ కిషోర్ శర్మలు ఘనంగా నిర్వహించారు దొర్నిపాడు గ్రామంలో కోపరేటివ్ సొసైటీ సీఈఓ సిద్ధి హర్ష వర్ధన్ దంపతులచె పురోహితులు శ్రీనివాస శర్మ స్వామివారికి ఘనంగా కళ్యాణమహోత్సవమ్ చేశారు. చాకరాజు వేముల గ్రామం లో చెన్న కేశ్వర. ఆలయం లోగల పురోహితులు కిషోర్ శర్మ ఆలయ ధర్మకర్త ఎందూరు గోపాల్ భార్య సుజాత చంద్రశేఖర్ చౌదరి , భార్యసుజాత మంజునాథ భార్య లక్ష్మీప్రసన్న ,కాకర్ల కుమార్ భార్య రామలక్ష్మి ,నలుగురు దంపతులతోకల్యాణ మహోత్సవం నిర్వహించారు ఈ గ్రామం లో గత దశాబ్దాల కాలం. నుండి శ్రీ. చెన్నకేశ్వరాస్వామి కళ్యాణంఎప్పుడు నిర్వహించలేదని గ్రామంపెద్ద టీడీపీ సీనియర్ నాయకుడు. వడ్ల ముడి మల్లేశ్వర చౌదరి అన్నారు ఈ ఉత్సవాలు. ఇప్పుడు నిర్వహించడం. గ్రామ ప్రజల అదృష్టం ఆని అన్నారు. ఆ శ్రీ చెన్న కేశవ స్వామి దీవెనలు చాకరాజు వేముల గ్రామం పైఎల్లప్పుడూ ఉంటాయన్నారు ఈ. ఉత్సవాలకార్యక్రమలలో ఆలయాల. ఇ ఒ లు. వీరయ్య. చంద్రుడు,పురోహితులు నరసింగరావు, చేతన్, కిషోర్ ధర్మతేజ, టీడీపీ నాయకుడు కేసీ డిష్టి బూటరీ ఉపాధ్యక్షు డు లింగుట్ల వెంకట నాయుడు నారాయణస్వామి, జగదీష్ ,సిద్ది సత్యం మాజీ ఆలయ ధర్మ కర్త లింగన్న ఆయా గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

## బెల్ట్ షాపుపై దాడులు నిర్వహించిన కంభం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ 8 క్వార్టర్ బాటిళ్లు సీజ్.. ఒకరు అరెస్టు...



**ఒంగోలు ( కంభం )చీఫ్ బ్యూరో జనవరి 10 పల్లె వెలుగు** ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలంలోని కాకర్ల గ్రామంలో గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఓ బెల్ట్ షాపుపై ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి వారి సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుబ్బారెడ్డి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని నుండి వద్ద నుండి 23 క్వార్టర్ (180 ఎంఎల్) బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందరరేగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. అదేవిధంగా బెల్ షాపు కేసులు నిర్వహించిన నమోదు కాబడిన ముగ్గురు వ్యక్తులపై అర్ధవీడు తాసిల్దారు యందు బైండోవర్ చేయడం జరిగింది. భవిష్యత్తులో ఎటువంటి మద్యం అమ్మకాలు నిర్వహించినట్లయితే వారిపై అపరాధ రుసుముగా 2 లక్షల రూపాయల అపరాధ రుసుము విధించబడును అని సదరు బైండోరు కాబడిన వ్యక్తులకు తాసిల్దార

# రాబోవు సంక్రాంతి సందర్భంగా వరు కూడా ఎటువంటి జూద క్రీడలు నిర్వహించవద్దు, ప్రోత్సహించవద్దు.

**కోడిపందాలు, జూదం, గుండాటలు మరియు ఇతర నిషేధిత ఆటలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు. నిషేధిత ఆటలను ఆడేందుకు అవకాశం ఉన్న ప్రదేశాలలో జిల్లా అంతట వాటిని నిరోధించడానికి పోలిసు వారి ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ కంచి.శ్రీనివాస రావు**

**నరసరావుపేట చీఫ్ బ్యూరో జనవరి 10 పల్లె వెలుగు** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, పోలీసు ఉన్నత అధికారుల నుండి క్షేత్రస్థాయి పోలీసు సిబ్బంది వరకు జిల్లా వ్యాప్తంగా నిషేధిత ఆటలను ఆడేందుకు అవకాశం ఉన్న ప్రదేశాలలో పర్యటించి, రాబోవు సంక్రాంతి పండుగ సందరరేగా కోడిపందాలు,జూదం, గుండాటలు మరియు ఇతర నిషేధిత ఆటలను నిరోధించుటకు గాను ప్రత్యేక నిఘా పెట్టడం జరిగింది. ఈ సందరరేగా

జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు మాట్లాడుతూ... జిల్లాలో సంక్రాంతి పండుగ రోజులలో కోడి పందాలు ఆడుటకు బరులు ఇచ్చినా, నిర్వహించినా, పాల్గొన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. గతంలో కోడిపందాలు,పేకాట లు నిర్వహించిన మరియు ఆడిన వారి పై జిల్లా వ్యాప్తంగా కౌన్సెలింగ్ మరియు బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామని తెలియపరిచినారు.

కోడి పందాలు, జూదాల వలన ప్రజలు సులభంగా డబ్బులు సంపాదించాలని ఆశపడి పందాలు కాసి డబ్బును నష్టపోతారు. దీని వలన వారి కుటుంబాలలో పండగ పూట కుటుంబం ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా కొందరు యువకులు జూదాల కు బానిసలై... కేసుల్లో ఇరుక్కుని తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. యువత ఇటువంటి కేసులలో ఉంటే వారి యొక్క భవిష్యత్తు అంధకారము అవుతుందని ఎస్పీ గారు తెలిపారు. కావున జూదం, కోడి పందాలు మరియు



నిషేధిత ఆటలు వంటి వాటికి లోనవ్వకుండా వాటికి దూరంగా ఉండాలని సూచించారు.

ప్రజలు కోడిపందాల పై మరియు ఇతర నిషేధిత ఆటల పై ఎలాంటి సమాచారం ఉన్న వెంటనే డయల్ 112 కు సమాచారం అందించాలని, తెలియపరచిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. నిర్మానుష్య ప్రదేశాలలో మరియు నిషేధిత ఆటలు నిర్వహించడానికి అవకాశం ఉన్న ప్రదేశాలలో డ్రోన్ ల సహాయంతో నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## కులగననలో తప్పులు సవరించుకొనేందుకు సమయం ఇవ్వాలి



**కొత్తపల్లి: జనవరి 10 పల్లె వెలుగు** ఏపీలో ఎస్సీ కులగననలో తప్పులను సరిదిద్దుకొనేందుకు ప్రభుత్వం సమయం ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు ఈ రాజు డిమాండ్ చేశారు. కొత్తపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కులగనన లో తప్పులు సరిచేసుకొనేందుకు ప్రభుత్వం ఈనెల 12 వతేదివరకు సమయం కేటాయించిందన్నారు. ఇంత తక్కువ సమయంలో తప్పులు సరిదిద్దుకోవడం సాధ్యం కాదని, వాటిని సరిచేసుకొనేందుకు మరో 10 రోజులు సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన సమయంలో ఆత్మకూరు ప్రాంతంలో పవిత్రమైన ఇస్తేమాను 3 రోజులు జరుపుకొనేందుకు ముస్లీంలకు ఇవ్వడంతో అధికారులు ఆ సభలకు సమయం కేటాయించడం, అలాగే 11 వతేదీ రెండవ శనివారం కావడం. 12 ఆదివారం కావడంతో తప్పులు సరిదిద్దుకొనే సమయం లేకుండా పోయిందన్నారు. అదేవిధంగా కులగణనపై అధికారులకు పూర్తి అవగాహన లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదన్నారు. ఈ సమస్యలన్నింటిని దృష్టిలో ఉంచుకొని తప్పులు సరిచేసుకోవడానికి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడానికి మరో 10 రోజులు అవకాకశం ఇవ్వాలని కోరారు.

# తిరుపతిలో భక్తుల మృతిని కూడా రాజకీయం చేస్తున్న జగన్





## టిడిపి రాష్ట్రప్రన కార్యదర్శి సోమిశెట్టి

**కర్నూలు పల్లె వెలుగు** ..తిరుమల వేంకటేశ్వరస్వామి వారి వైకుంఠ ద్వారదర్శనం కోసం టోకన్ వేయించుకునేందుకు తిరువతికి వచ్చిన బత్తులు బైరాగిపట్టెడ కేంద్రంలో జరిగిన తొక్కిసలాటలో 6 మంది భక్తులు మృతిచెందడం బాధాకరమైన సంగటన, అయితే దానిని కూడా వై.సి.పి. నేత జగన్మోహన్రెడ్డి రాజకీయం చేయడం వారి శవరాజకీయాలకు విదర్శనమనీ తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ రోజు వారు స్పందిస్తూ పత్రికల వారితో మాట్లాడారు. ముందుగా మృతిచెందిన వారి కుటుంబాల వారికి తన సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, మరణించిన వారి ఆత్మలకు శాంతిచేకూరాలని భగవంతున్ని కోరుకున్నారు. ఈ సంగటనతో ఎంతో మనస్తాపానికి గురైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెంటనే తన మంత్రివర్గసహచరులను తిరుమలకు పంపి క్షతగాత్రులకు కావలనని వైద్యం, ఇతరత్రా సహాయక కార్యక్రమాలను చేపట్టేలే ఆదేశించి నిన్నటి రోజున స్వయంగా వారే వచ్చి పరిస్థితిని సమీక్షించారనీ, అయితే జగన్మోహన్రెడ్డి అధికారంలో ఉన్నన్ని రోజులు ఏ రోజు ప్రజల గురించి పట్టించుకోకుండా, గడపదాటి బయటకు రాలేదు. అలాంటి వ్యక్తి నిన్నటి రోజు తిరుపతికి వచ్చి పోలీసు వారిని చంద్రబాబు కుప్పం పర్యటనలో తరిస్తున్నారంటూ వారిని నిందిస్తూ, తన తండ్రి మరణంతో మొదలు పెట్టిన శవరాజకీయాలు తిరుపతిలో కూడా కొనసాగించే ప్రయత్నం చేశారని, వారితోపాటు. వారి చెంచాగాళ్లు కూడా ఇదే తరహాలో శవరాజకీయాలు మాట్లామతున్నారు. జగన్కు తలపొగరుతో కళ్లు నెత్తికెక్కాయనీ, అను నిత్యం ప్రజలకోసం రోజుకు 18 గంటలు పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై అవాకలు, చెవాకులు పేలుతున్నారనీ, ఇలాంటి వాన్ని రాష్ట్రంనుండి తరిమికొట్టాలనీ ప్రజలకు పిలుపునిస్తున్నా. శవరాజకీయాలు మొదలుపెట్టారనీ అన్నారు. ఒక పక్క రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జరిగిన సంఘటనపై క్షమాపణలు కోరారు. అదితెలుసుకోకుండా ఇంగితజ్ఞానం లేకుండి జగన్, కరా?కర్రెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడారనీ, గతంలో వై.యస్.ఆర్. ఇలాగే తలపాగరుతో వెంకన్నకు మూడుకొండలనీ, కొండల్లోనే దిక్కులేని చావువచ్చారు. నీవు చేసిన దోపిడి కారణంగా దేవదేవుడు నీకు రెండు నామాలు 11 సీట్లు ఇచ్చారనీ ఇకనైనా నీ శవరాజకీయాలు మానుకోవాలనీ సూచిస్తున్నా. టిటిడిలో ఎన్నడూ ఈలాంటి దురెటనలు జరుగలేదనీ ఇది ఎంతో భాధాకరమైన అంశమనీ మృతుల కుటుంబాల వారికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. వైకుంఠద్వార దర్శనం 10 రోజులపాటు ఉంటుందన్న విషయాన్ని భక్తులు గుర్తుంచుకొని తొందరపడకుండా దైవదర్శనం చేసుకోవాలని భక్తులకు విజ్ఞప్తిచేశారు

## గర్భిణి బాలింత మహిళలకు అన్నదానం చేసిన సర్పంచ్ దంపతులు.

**పల్లె వెలుగు శిరివెళ్ల - (యర్రగుంట్ల) :-** మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీలో గల ప్రభుత్వ వైద్యశాలలో రుద్రవరం మండలం చిలకలూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గోపవరం ప్రసాద్ రెడ్డి అన్నపూర?మ్మ దంపతులు శుక్రవారం అన్నదానం చేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. సుదూర ప్రాంతాల నుండి ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి వైద్య ఆరోగ్య సేవలు పొందుతూ ఉన్న మహిళలకు వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిలకలూరు గ్రామానికి చెందిన గోపవరం రామిరెడ్డి తులసమ్మ దంపతుల కుమారుడు గోపవరం ప్రసాదరెడ్డి అయన సతీమణి పూర?మ్మ దంపతులు వైకుంఠ ఏకాదశి సందరరేగా అన్నదానం నిర్వహించారు. ఈ సందరరేగా సర్పంచ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అన్నదానం మహా గొప్పదని అందులోనూ గర్భిణీ బాలింత మహిళలకు మరియు వారి వెంట వచ్చిన కుటుంబ సభ్యులకు అన్నదానం చేయడం ఒక పుణ్యఫలం అని పేర్కొన్నారు. వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తూ ఎందరో మహిళలకు అన్నదానం నిర్వహించి ప్రత్యక్షంగా పరోక్షంగా కారణమవుతూ మానవతా దృక్పథాన్ని చాటుకుంటున్న వివేకానంద సొసైటీ సేవలను కొనియాడారు. పలువురు ప్రముఖులు పారిశ్రామికవేత్తలు విద్యా ఉద్యోగులు అన్నదాన కార్యక్రమానికై చేయూత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. చిలకలూరి గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి దంపతులను వివేకానందా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు.



## మల్యాల గ్రామంలో పొలంబడి కార్యక్రమం.

**నందికొట్కూరు జనవరి 10 పల్లె వెలుగు )** నందికొట్కూరు మండల పరిధిలోని మల్యాల గ్రామం లో శుక్రవారం మండల వ్యవసాయ శాఖ అధికారులు పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా మండల వ్యవసాయ అధికారి షేక్షావలి వివిధ పంటలపై అధిక దిగుబడులను రైతుల పొందేలా, పంటలను చీడ పీడ పురుగుల నివారణ పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి, రైతు భరోసా కేంద్ర సిబ్బంది, జెడ్ బి ఎం ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# స్వామి అమ్మవార్లకు విశేష పుష్పార్చన





**శ్రీశైలం జనవరి 10 పల్లె వెలుగు** లోకకల్యాణం కోసం జనవరి 10 పుష్యశుద్ధ ఏకాదశి రోజున శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పుష్పార్చన జరిపించబడుతుంది. ఈ పుష్పకైంకర్యములో గులాబి, చేమంతి, సుగంధాలు, నూరువరహాలు, కాగడా మల్లెలు, సన్నజాజులు, విరజాజులు, గన్నేరు, కనకాంబరం, సంపంగి, తామర మొదలైన పుష్పాలు, బిల్వం, దవనం, మరువం, మొదలైన పత్రాలతో శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పూజాదికాలు నిర్వహించబడుతాయి. సుమారు 4వేల కేజీల పుష్పాలు ఈ పుష్పార్చనకు వినియోగించబడుతాయి. మొత్తం 40 రకాల పుష్పాలతో ఈ పుష్పార్చన జరిపించబడుతుంది. రేపు సాయంకాలం గం.6.00లకు అక్కమహాదేవి అలంకారమండపంలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు పుష్పార్చన నిర్వహించబడుతుంది. కాగా జ్యోతిర్లింగ స్వరూపుడైన మల్లికార్జునస్వామివారు పుష్పప్రియుడని ప్రతీతీ. మల్లికాపుష్పాలతో పూజింపబడిన కారణంగానే శ్రీస్వామివారికి మల్లికార్జునుడనే పేరు ఏర్పడింది. యుగయుగాలనుంచి కూడా కరవీరుడు, పుష్పదంతుడు, చంద్రవతి మొదలైన భక్తులెందరో స్వామివారికి పుష్పకైంకర్యాన్ని చేసి తరించారు. అదేవిధంగా మహాశక్తి స్వరూపిణి అయిన శ్రీభ్రమరాంబాదేవివారికి కూడా పుష్పార్చన ప్రీతికరమని చెప్పబడుతోంది. ఈ కారణంగా లోకకల్యాణం కోసం పుష్యశుద్ధ ఏకాదశిన శ్రీస్వామిఅమ్మవార్లకు ఈ పుష్పార్చన జరిపించబడుతున్నది. ఈ సందర్భంగా చతుర్వేద పారాయణలు కూడా జరిపించబడుతాయి. దేవస్థానం వేదపండితులే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మరో 15 మంది వేదపండితులు కూడా ఈ పారాయణలలో పాల్గొంటారు. కాగా ఈ పుష్పకైంకర్యానికి అవసరమైన పుష్పాలన్నింటిని కూడా శ్రీ రామచంద్రయాదవ్, పుంగనూరు వారు పూర్తి విరాళంగా సమర్పిస్తున్నారు.



## వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ కోదండరామాలయం దేవస్థానం నందు ఉత్తర ద్వారా దర్శనం





**చాగలమర్రి. జనవరి 10 . పల్లె వెలుగు** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం చాగలమర్రి గ్రామంలో కూరపాటి వీధిలోనీ కోదండరామాలయములో కొలువైన శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం నందు ఆలయ పూజారి అర్చకత్వంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేకువజామునే స్వామి వారికి పంచామ ృతాభిషేకం నిర్వహించి విశేష పూజలు జరిపించారు .అనంతరం భక్తులు ఉత్తర ద్వారం గుండా ప్రవేశించి స్వామి వార్లను దర్శించుకున్నారు.భక్తుల తాకిడిని అంచనా వేసి ఆలయ కోశాధికారి కూరపాటి లక్ష్మీనారాయణ, ఆలయ సిబ్బంది ముందస్తుగా ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మదళ్ళపల్లె సత్యనారాయణ , కోశాధికారి కూరపాటి లక్ష్మీనారాయణ ,కార్యదర్శులు పగడాల వెంకట క ృష?య్య , గౌరవ అధ్యక్షులు తొమ్మంద్రు మల్లికార్జున , ఉపకార్యదర్శులు కూరపాటి జగన్ మోహన్ రావు , బోనాతం రఘురామయ్య , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఇంజనీరింగ్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని నిరసన దీక్ష

**నంద్యాల ప్రతినిధి. జనవరి 10 . పల్లె వెలుగు** ):నంద్యాల మునిసిపాలిటి డిస్ట్రిబ్యుషన్, వాటర్ వర్క్స్, పంప్ హౌస్లు %ఢ% ఫిల్టర్ బెడ్స్, స్ట్రీట్ లైటింగ్ మరియు ఇతర విభాగములలో పనిచేయుచున్న కాంట్రాక్టు/ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారము కొరకు మునిసిపల్ ఆఫీసు వద్ద నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కే మహమ్మద్ గౌస్, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు క ృష?య్య, నాయకులు, రామక ృష?, ఆదాము, రామాంజనేయులు, బసవయ్య,మురళి, బాలదుర్గన్న వీరితో పాటు మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు 100 మందికి పైగా పాల్గొనడం జరిగింది

అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో 21 రోజుల సమ్మె సందర్భంగా అధికారంలోకి రాకముందు టిడిపి నాయకులు అన్ని రకాల సమస్యలను ప్రస్తుత సీఎం, డిప్యూటీ సీఎం లతో సహా టిడిపి ప్రభుత్వం వస్తే నెరవేరుస్తుందని హామీలు ఇచ్చారని, దాదాపు ఏడు నెలలు కావస్తున్న ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని, ముఖ్యంగా కనీస వేతనం 26000 అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ కార్మికులు అందర్నీ రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని, శానిటేషన్ కార్మికులతో సమానమైన వేతనాలు అందరికీ అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్త సమస్యలను రాష్ట్ర మైనార్టీ శాఖ న్యాయశాఖ మంత్రివర్యులు శ్రీ ఎన్ఎండి ఫరూక్ గారు పరిష్కారం చేయడంతో పాటు ఈ క్రింద తెలుపబడిన నంద్యాల మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను మున్సిపల్ ఇంజనీర్ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు.



## హరీశ్ రావును 28వ తేదీ వరకు అరెస్ట్ చేయవద్దు: పోలీసులకు హైకోర్టు ఆదేశాలు

తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు తాత్కాలిక ఊరట లభించింది. పంజాగుట్ట పోలీసులు తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని, అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో హరీశ్ రావు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను గతంలో విచారించిన న్యాయస్థానం... హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది. ఈరోజు నేడు మరోసారి ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది.

కౌంటర్ దాఖలు చేయాలని ఫిర్యాదుదారు చక్రధర్ గౌడ్‌కు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 28వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దని మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది.

గత అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గంలో హరీశ్ రావుపై చక్రధర్ గౌడ్ పోటీ చేశారు. అయితే హరీశ్ రావు కక్షకట్టి తనను క్రిమినల్ కేసుల్లో ఇరికించారని, తన ఫోన్‌ను ట్యాప్ చేయించారని ఆరోపిస్తూ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో హరీశ్ రావు క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటం.



**నందికొట్కూరు జనవరి 10 పల్లె వెలుగు** ఎన్నికల హామీలలో ఇచ్చిన విధంగా పేదలందరికి రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలని సిపిఐ జిల్లా నాయకులు రఘురామమూర్తి, పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శు క్రవారం పట్టణంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు పేదలకు ఇళ్ల స్థలం కేటాయించి పట్టాలు ఇవ్వాలని సీపీఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన ధర్నా కార్యక్రమములో సీపీఐ జిల్లా నాయకులు రఘురాం మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమమును ఉద్దేశించి మాట్లాడుతూ పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ఇల్లు కట్టుకొని నివసించెందుకు నిరుపేదలకు కనీసం ఇళ్ల స్థలాలు లేవన్నారు.గత ఎన్నికలలో కూటమి పార్టీ ఎన్నికలలో తాము అధికారంలోకి వస్తే పట్టణ ప్రాంతాల్లోని పేదలకు రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంటస్థలం, ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు ఇస్తానన్న హామీ ని నేటి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు దాటిన ఇచ్చిన హామీల పట్ల నిర్లక్ష్యం వహించడం తగదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు, పేదలకు ఇళ్ల స్థలాలు ఇల్లు కట్టించెంతవరకు తమ పోరాటం ఆగదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి రజితమ్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మహానంది, దినేష్, వీరేంద్ర, సిపిఐ నాయకులు నరసింహ, సామెల్, శ్రీను, లక్ష్మి, యశోదమ్మ పాల్గొన్నారు.

## జార్ఖండ్ రాష్ట్రం నుంచి ఆల్ ఇండియా సైకిల్ యాత్రగా బయలుదేరిన నాగేశ్వర్

**జనవరి 10 పల్లె వెలుగు** జార్ఖండ్ రాష్ట్రం నుంచి ఆల్ ఇండియా సైకిల్ యాత్రగా బయలుదేరిన నాగేశ్వర్ అనే యాత్రికుడు శుక్రవారం నంద్యాల జిల్లా ఆత్మకూరుకు చేరుకున్నాడు నాగేశ్వర్ మాట్లాడుతూ 2023 డిసెంబర్ 9న గ్రీన్ ఇండియా - సేవ్ నేచర్ - స్టాప్ పొల్యూషన్ అనే బోర్డుతో సైకిల్ పై యాత్ర ప్రారంభించానన్నారు జాతీయ జెండా ధరించి కరా?టక తెలంగాణ తమిళనాడు ఏపీ మీదుగా యాత్ర సాగిస్తూ శ్రీశైలం వెళ్తున్నట్టు తెలిపాడు

## శ్రీ గంగ భవాని దేవస్థానం నూతన కమిటీ ఏర్పాటు



**నంద్యాల ప్రతినిధి :-జనవరి 11 పల్లె వెలుగు** నంద్యాల పట్టణం లో కుందూ నది ఓదున వెలసిన శ్రీ శ్రీ గంగ భవాని ఆలయం నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది అన్ని సంఘ పెద్దలు మీడియా సమావేశం లో తెలియచేసారు. గౌరవ అధ్యక్షులు జి. భీష్మ, కమిటీ ప్రెసిడెంట్ నాగభూషణం.వై, వైస్ ప్రెసిడెంట్ నాగరాజు. డి,లింగమూర్తి.ఎల్,(ట్రెసారార్) శ్రీను, సెక్రటరీ డి. మున్ని, జాయింట్ సెక్రటరీ ఎన్. హరిప్రసాద్, కమిటీ సభ్యులు సంజప్ప. ఎన్, సి. నరసింహులు, ఎన్. సుధాకర్, దుర్గ.డి. మరియు పూజారి జమ్ములయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతను గుర్తుచేసి, పురోభివృద్ధికి దోహదపడేవే పండుగలు

## -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.



**జూపాడుబంగ్లా. జనవరి 10 . పల్లె వెలుగు** :సామాజిక బాధ్యతను గుర్తుచేసి, పురోభివ ృద్ధికి దోహదపడేవే పండుగలు అని, పండుగల వెనుక ఉన్న పరమార్థాన్ని తెలుసుకోవాలని , అప్పుడే భారతీయ సంస్క ృతియొక్క ఔన్నత్యాన్ని తెలుసుకోవచ్చని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, జూపాడుబంగ్లా మండలం, పారుమంచాల గ్రామంలోని శ్రీ రామాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు ప్రవచించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం భగవద్గీతలపై తితిదే ధర్మాచార్యులు ఆమంచి వేంకటేశ్వర్లు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ రామాలయం కమిటీ అధ్యక్షులు లోకేశ్వర రెడ్డి, భజన మండలి అధ్యక్షులు మండ్ల రాముడు, ధర్మ ప్రచార మండలి సభ్యులు పి.రామచంద్రుడు, శివశంకర్ రెడ్డి, భజన మండలి సభ్యులు పి.శివారెడ్డి, పాపయ్యాచారి, ఎస్.వెంకటస్వామి, జనార్ధన రెడ్డి, డోలక్ మాష్టరు డి.బాబు, ఎన్.ఆంజనేయులు, ఒ.వెంకటరమణ, తెలుగు వెంకటేశ్వర్లు, సి.రాము, సి.శేఖర్, ఎం.పవన్ కుమార్, జి.పుల్లయ్య, కె.మహేశ్, తోట రమేశ్, సురేందర్ రెడ్డి, శివ, పి.చిన్న స్వాములుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# భూ సమస్యలకు సత్వర పరిష్కారం చూపండి







## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. జనవరి 10 . పల్లె వెలుగు** ):భూమి రికార్డులలో మ్యూటేషన్ల దిద్దుబాటు, రెవెన్యూ సదస్సుల్లో భూ పరిష్కార నిమిత్తం స్వీకరించిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నిర్ి?త కాలపరిమితి లోగా పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మండల తాసిల్దార్లు, ఆర్డీఓలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్ సి. విష? చరణ్ తో కలిసి భూ సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, అన్ని మండలాల తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ భూమి రికార్డులలో మ్యూటేషన్ల దిద్దుబాటు కోసం పెండింగ్లో ఉన్న దరఖాస్తులతో పాటు రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను కూడా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఆళ్లగడ్డ, బండి ఆత్మకూరు, పాములపాడు, నందికొట్కూర్, నంద్యాల అర్బన్, రూరల్ పాణ్యం, పగిడ్యాల తదితర మండలాల్లో విఆర్ఓ, తాసిల్దార్, ఆర్డీఓ లాగిన్ లలో పెండింగ్ లో ఉన్న మ్యుటేషన్ ట్రాన్సాక్షన్ దరఖాస్తులను క్లియర్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్న రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు నమోదు చేయడంతో పాటు 45 రోజుల్లో రీసర్వే నిర్వహించి భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను కూడా పెండింగ్ లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని కలెక్టర్ సూచించారు. పెండింగ్లో ఉన్న కోర్టు కేసులకు కౌంటర్ వేయడంతో పాటు కోర్టు మధ్యంతర, తుది ఉత్తర్వులను ఖచ్చితంగా అమలు పరచాలన్నారు. పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులు, జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో పైలెట్ ప్రాతిపదికన గ్రామాన్ని ఎంపిక చేసుకుని గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ భూమి సరిహద్దులు గుర్తించి రీసర్వే పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామసభ నిర్వహించే రోజు గ్రామస్తులందరికీ తెలిసేలా ముందుగానే టామ్ టామ్ వేయించి విస్తృత ప్రచారం చేయాలన్నారు.



# ముక్కోటి ఏకాదశి పూజల్లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నందికొట్కూరు. జనవరి 10 . పల్లె వెలుగు** :నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బొల్లవరం గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామీ ఆలయంలో శుక్రవారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముక్కోటి ఏకాదశి పూజలు నిర్వహించి, శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకున్నారు. ఎంతో పవిత్రమైన వైకుంఠ ఏకాదశి రోజు ధనుర్మాస పూజల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు , పూజారులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆలయ మర్యాదలతో సాధర స్వాగతం పలికి విశేష పూజల అనంతరం తీర్థ ప్రసాదం అందించి సన్మానం చేశారు.



# నంద్యాలలో ఘనంగా.. మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు





**నంద్యాల ప్రతినిధి. జనవరి 10 . పల్లె వెలుగు** ):నంద్యాలలో వైఎస్ఆర్ సీపీ కార్యాలయం లో నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు డాక్టర్ దాల్మిల్ అమీర్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించి. కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మాట్లాడుతూ.. మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు, ఆయురారోగ్యంతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సామాజిక సేవ, రాజకీయ రంగంలో గొప్ప వ్యక్తిగా అందరికీ ఆదర్శనీయుడుగా స్పూర్తి ప్రదాతగా నిలిచారని కొనియాడారు. స్వశక్తితో ఉన్నత స్థానాన్ని అధిరోహించారని, అలాగే రాజకీయ రంగంలో ఎందరికో ఆదర్శప్రాయుడిగా గెలిచారని అన్నారు. రాష్ట్ర రాజకీయ రంగంలో తనదైన ముద్రను వేసుకున్న నేత అని పేర్కొన్నారు. విలువలతో కూడిన రాజకీయానికి శిల్ప మోహన్ రెడ్డి చిరునామాగా నిలిచారని అన్నారు. పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తన వంతు సేవను అందించాలన్న సమున్నత ఆశయాలతో

శిల్పా సేవా సమితిని ప్రారంభించి, వివిధ రంగాలలో వేలాదిమంది నిరుద్యోగులకు, యువతకు ఉపాధి కల్పించి వారి జీవితాలలో వెలుగులు నింపారని తెలిపారు. రాజకీయంలో గెలుపు ఓటములకు అతీతంగా శిల్పా సేవా సమితి ద్వారా నిరంతర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న గొప్ప నాయకుడు అని కొనియాడారు. ఎటువంటి సామాజిక సేవ రాజకీయ దురంధరుడైన మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి జీవితం అందరికీ ఆదర్శం, స్పూర్తిదాయకంగా నిలవాలని వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ సోమశేఖర్ రెడ్డి, నంద్యాల డిస్ట్రిక్ట్ వైయస్సార్ జనరల్ సెక్రెటరీ ఆర్గనైజర్స్ ,దేవనగర్ బాషా, హరి, వైయస్సార్ జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమ ృతరాజ్, వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా మేధావుల ఫోరం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా మున్సిపల్ లివింగ్ ప్రెసిడెంట్ టివై శివయ్య, వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా కల్చరల్ వింగ్ ప్రెసిడెంట్ టీవీ రమణ, మరియు వైఎస్ఆర్సిపి కౌన్సిలర్స్ మేష చంద్రశేఖర్ ,షాదిక్ బాషా, క ృష?మోహన్, విజయభాస్కర్, చంద్రశేఖర్ రెడ్డి, సమ్మద్, కలాం భాష, ఆరిఫ్ నాయక్ ,కోఆప్షన్ సభ్యులు పడకండ్ల సుబ్రహ్మణ్యం , సలాం ముల్ల,వైసిపి నాయకులు నెరవాటి సత్యనారాయణ, సుబ్బ లక్ష్మయ్య, క ృషా?రెడ్డి, లక్ష్మీనారాయణ, పున్న శేషయ్య, కిరణ్ కుమార్, సుబ్బరాయుడు ,ఎద్దు రవి, దండే సుధాకర్ ,చింత శ్రీనివాసులు, కాల్వ నాగరాజు, రామచంద్రుడు ,శ్రీరాములు ,జాకీర్ హుస్సేన్, రహంతుల్లా , జలీల్, జంబులయ్య, కాసిం, ఆంజనేయులు, భాస్కర్ రెడ్డి, శంకర్ నాయక్ ,గన్ని కరీం ,మహబూబ్ బాషా ,సోహెల్ రానా, సత్యం మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# శ్రీశైలం జలాశయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి 21 లక్షల చేప పిల్లలు వదిలారు.

## -మత్స్యకారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుంది



**నందికొట్కూర్. జనవరి 10 . పల్లె వెలుగు** :నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సమక్షంలో శుక్రవారం పగిడ్యాల మండలం నెహ్రూ నగర్ గ్రామంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో శ్రీశైలం జలాశయంలో చేపపిల్లల సీడ్ ను వదలారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ, "మత్స్యకారుల ఆర్థిక ప్రగతికి ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని . టీడీపీ నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వం మత్స్యకారుల అభ్యున్నతికి నూతన పథకాలు ప్రవేశపెడుతూ, వారికి స్థిరమైన జీవనోపాధి కల్పించేందుకు కట్టుబడి ఉందన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా డీఎఫ్సీఎస్ చైర్మన్ బియస్ నవీన్ కుమార్ మాట్లాడుతూ, "ఈ కార్యక్రమం జలవనరుల సమర్థ వినియోగంతో పాటు మత్స్యకారుల ఆదాయాన్ని పెంచడంలో దోహదపడుతుందన్నారు .కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ రాఘవ రెడ్డి , డిప్యూటీ డైరెక్టర్ ఆఫీసర్ శ్యామల, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ సంధ్యారాణి, పగిడాల ఎంపీడీవో సుమిత్రమ్మ , నెహ్రూ నగర్ సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి , స్థానిక మత్స్యకారులు పాల్గొనగా మత్స్య సంపద పెంపొందించడం, మత్స్యకారుల జీవితాల్లో వెలుగులతో కూడిన మార్పులు తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా మత్స్యశాఖ చర్యలు చేపడుతున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.



# గోకులం షెడ్లు ప్రారంభించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నందికొట్కూరు. జనవరి 10 పల్లె వెలుగు** ):పశు పోషణ, వాటి అభివ ృద్ధికి గోకులం షెడ్లు ఎంతో ఉపయోగపడతాయని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రి, కొత్త ముచ్చుమర్రి గ్రామాల్లో శుక్రవారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గోకులం షెడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు గోకులం షెడ్లు ఎంతో ఉపయోగం అన్నారు. ప్రభుత్వం రైతులను ప్రోత్సహించి, పశుసంపద పెరిగేందుకు, పశువుల ఆరోగ్య సంరక్షణకు కృషి చేసేందుకు సబ్సిడీ అందించి గోకులం షెడ్లు అర్హులకు మంజూరు చేస్తుందన్నారు. అర్హులు ప్రభుత్వ సబ్సిడీని సద్వినియోగం చేసుకొని గోకులం షెడ్ల ద్వారా పశువులను సంరక్షణ చేసుకోవాలని ఎంపీ శబరి కోరారు.



# శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల సావరీ మైండ్స్ కంపెనీ మధ్య ఒప్పందం

నంద్యాల ప్రతినిధి. జనవరి 10 . పల్లె వెలుగు నంద్యాల శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల సావరీ మైండ్స్ కేంపెనీలో ఒప్పందం కుదుర్చుకుంది. ఇది సైబర్ సెక్యూరిటీ రంగంలో అగ్రగామి సంస్థ. ఈ ఒప్పందం కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డా? యం.వి. సుబ్రమణ్యం మరియు సావరీ మైండ్స్ సి.ఇ.ఒ బి.వై. అమీర్ కుమర్ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం విద్యా మరియు పరిశ్రమల మధ్య సంబంధాలను బలపరచి, నైపృుం అభివ ృద్ధి కార్యక్రమాలకు దారితీస్తుంది .

కళాశాల ప్రిన్సిపల్ యం.వి. సుబ్రమణ్యం మాట్లాడుతూ "ఈ భాగస్యాచ్యంలో శాంతిరామ్ కళాశాల విద్యార్థులు మరియు అజ్ఞపకులు ఇంటర్న్షిప్ అవకాశాలు, వర్క్షాప్స్, సెమినార్స్, రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ మరియు ప్లేస్మెంట్ సహాయం పొందగలుగుతారు " అని తెలిపారు.సావరీ మైండ్స్ సి.ఇ.డి, బి.వై. అమిత్ కుమార్ మాట్లాడుడు యువ ప్రతిభను ప్రోత్సహించడంలో మరియు భావి ఆవిష్కర్మలను దారితీసే కార్యక్రమాలలో సావరీ మైండ్స్ ఎల్లప్పుడూ ముందుంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వి. లక్ష్మీ చైతన్య, విభాగాధిపతి యస్.యం.డి. ఫరూక్, మరియు అద్యాపకు బ ృందం పాల్గొన్నారు.



# పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వకుంటే మంత్రి ఇంటిని ముట్టడిస్తాం

## -ఎన్ రంగనాయుడు సిపిఐ జిల్లా కార్యదర్శి




నంద్యాల ప్రతినిధి. జనవరి 10 .పల్లె వెలుగు :భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నంద్యాల పట్టణంలోని ఇల్లు లేని నిరు పేదలతో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇల్లు లేని నిరుపేదలకు పట్టణాలలో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని నిర్మాణానికి హౌసింగ్ లోన్ 5 లక్షల రూపాయలు ఇవ్వాలని పిలుపు ఇవ్వడం జరిగింది అని అన్నారు.మన నంద్యాల జిల్లాలో నవంబర్ 18 వ తారీఖున అన్ని మండల గ్రామాల సచివాలయంలో ఇల్లు లేని నిరు పేదలతో వ్యక్తిగత అర్జీలను ఇప్పించడం జరిగింది. రెండవ విడత మండల తహసిల్దార్ కార్యాలయాల దగ్గర ఇల్లు లేని నిరుపేదలతో ధర్నా నిర్వహించడం జరుగుతుంది.తరువాత జిల్లావ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర బాధితులతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు.ఈ ఉద్యమాలకు ప్రభుత్వం నుండి స్పందన రాకపోతే పేద ప్రజల కోసం నంద్యాలలో మంత్రి ఇల్లును ముట్టడిస్తామని అన్నారు .సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల టౌన్ లో ఇల్లు లేని నిరుపేదలతో ఈరోజు 300 మందితో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తహసిల్దార్ రామ సంజీవయ్య కి అర్జీలను ఇప్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు. సిపిఐ శాఖ కార్యదర్శి సహాయ కార్యదర్శులు ఎం హబీబ్ బేగ్. షేక్షా వలి .సాల మద్దిలేటి. మద్దయ్య . హుస్సేన్ సా .నారాయణమ్మ. చాంద్ భాష. కిట్టు. శ్రీనివాసులు. సిద్ధిక్. హుస్సేన్సా .మా భాష శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# వైకుంఠ ఏకాదశి సందర్భంగా చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు ఉత్తర ద్వారా దర్శనం




చాగలమర్రి. జనవరి 10 .పల్లె వెలుగు నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం మద్దూరు గ్రామంలో ఉత్తర ద్వారంలోనే కొలువైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం నందు ఆలయ పూజారి కిషోర్ శర్మ , సాయి శ్రావణ్ శర్మ అర్చకత్వంలో వైకుంఠ ఏకాదశి సందఠరేగా వేకువజామునే స్వామి వారికి పంచామ ృతాభిషేకం నిర్వహించి విశేష పూజలు జరిపించారు .అనంతరం భక్తులు ఉత్తర ద్వారం గుండా ప్రవేశించి స్వామి వార్లను దర్శించుకున్నారు.భక్తుల తాకిడిని అంచనా వేసి ఆలయ అధ్యక్షుడు నరసయ్య , ఆలయ సిబ్బంది ముందస్తుగా ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళగడ్డ రూరల్ సిఐ మురళీధర్ రెడ్డి ఆధ్వర్యములో భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీస్ సిబ్బందిని ఏర్పాట్లు చేశారు. ఆలయ కమిటీ భక్తులకు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు.




# శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామీ దేవస్థానం నందు ఉత్తర ద్వారా దర్శనం



చాగలమర్రి. జనవరి 10 .పల్లె వెలుగు నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం మూడురాళ్ళపల్లె గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ఆలయ పూజారి కళ్యాణ్ శర్మ , శివ శంకర్ శర్మ అర్చకత్వంలో వైకుంఠ ఏకాదశి సందఠరేగా వేకువజామునే స్వామి వారికి పంచామ ృతాభిషేకం నిర్వహించి విశేష పూజలు జరిపించారు .అనంతరం భక్తులు ఉత్తర ద్వారం గుండా ప్రవేశించి స్వామి వార్లను దర్శించుకున్నారు.భక్తుల తాకిడిని అంచనా వేసి గ్రామ ప్రజలు ముందస్తుగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు పులి చిన్న ఓబుల్ రెడ్డి ( ఇంజనీర్ ) ధర్మపత్ని పద్మావతమ్మ , పులి పెద్ద ఓబుల్ రెడ్డి , చంద్ర శేఖర్ రెడ్డి , సుదర్శన్ రెడ్డి , బ్రహ్మయ్య ఆచారి , నారాయణ , కూరపాటి గోకుల్ క ృష? , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసాపై కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

అమలు చేయాలని, వీటిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. పథకాల అమలుపై గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో సభలు నిర్వహించాలన్నారు. ఈ నెల 26 తర్వాత జిల్లాల్లో పర్యటిస్తానని రేవంత్ రెడ్డి చెప్పారు. అన్ని జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా చెల్లిస్తామన్నారు. పంట వేసినా, వేయకపోయినా సాగుకు అనుకూలమైన భూమికి మాత్రం రైతు భరోసా ఇవ్వాల్సిందే అన్నారు. అనర్హులకు మాత్రం రైతు భరోసా ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హులను, అనర్హులను గుర్తించాలన్నారు. స్థిరాస్తి భూములు, లేఅవుట్లు, నాలా కన్వర్షన్, మైనింగ్, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు సేకరించిన భూముల వివరాలను సేకరించాలన్నారు.

# బేయర్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



సిరివెళ్ల పల్లె వెలుగు సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో బహుళ జాతి సంస్థ బేయర్ కంపెనీ ఆధ్వర్యంలో కోటపాడు గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రైతుల కుటుంబాలు ఆనందోత్సవంతో పాల్గొన్నారు. బేయర్ కంపెనీ రైతాంగానికి తోడుగా ఎన్నో సేవలు మరియు వ్యవసాయంలో సలహాలు నూతన ఉత్పాదనలు అందిస్తూ ఎప్పుడు రైతులకు సహాయపడుతుందని ఆ గ్రామ రైతులు తెలియజేశారు. ఈ సందఠరేగా ముగ్గుల పోటీలో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు కూడా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంపెనీ సీసీఎం మంజునాథరెడ్డి మరియు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు. ఈ సందఠరేగా మంజునాథ రెడ్డి మాట్లాడుతూ బేయర్ కంపెనీ రైతులకు అందుబాటులో ఉంటుందని మంచి ఉత్పత్తులు వాడి మంచి దిగుబడి పొందాలని కోరుకుంటున్నాను అని వారు తెలియజేశారు.

# ఘనంగా వైకుంఠ ఏకాదశి.

## ఆలయ కార్య నిర్వహణ అధికారి గోవర్ధన్.

సిరివెళ్ల,జనవరి10.పల్లె వెలుగు :మండల పరిధిలోని గుండం పాడు గ్రామంలో ఈనెల 10వ తేదీ శుక్రవారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంనందు ఘనంగా వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలను ఘనంగా ఆలయ నిర్వహణ అధికారి గోవర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందఠరేగా శ్రీవెంక టేశ్వర స్వామి ఆలయాన్ని పూల మాలలతో, రంగురం గుల విద్యుత్ బల్బులతో తీర్చిదిద్దారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కి పూల మాలలతో బంగారుఆభరణాలతో కను లకు ఇంపుగా తీర్చిదిద్దారు. అనంతరం అసుండి అశోక్ శాస్త్రి పూజారి వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహిం చారు. ఈ సందఠరేగా స్వామివారికి సంకల్పం గోత్రనామాలు కలశ పూజలు వినాయకుని పూజలు యంత్ర ప్రతిష్ట. దళిత పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు. అనంతరం ఉత్తర ద్వారం నుండి స్వామివారిని దర్శించుకుని కాయ కర్పూరం నొసంగి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాత్రివేళ నంద్యాల భక్త బ ృందం వారిచే భజన కార్యక్రమాలనుచేశారు.





# కశెట్టి సుబ్బమ్మ బాలాజీ మర్చంట్ లో లక్ష తులసి దళార్చన



నంద్యాల ప్రతినిధి. జనవరి 10 .పల్లె వెలుగు వైకుంఠ ఏకాదశి సందఠరేగా కశెట్టి సుబ్బమ్మ బాలాజీ మర్చంట్ కమిటీ కళ్యాణ మండపం ఆలయంలో లక్ష తులసి దళార్చన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది .దాదాపుగా 300 మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని లక్షతులసి అర్చన ఆలయ అర్చకులు నిఖిలేష్ శర్మ అర్చకత్వంలో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంతంగా చేయడమైనది. లక్ష తులసి కార్యక్రమానికి సహకరించిన వారు కశెట్టి క ృష?మూర్తి లగిశెట్టి సురేష్ కుమార్, సిరిగిరి గోపాలరావు. ఈ కార్యక్రమంలో కమిటి అధ్యక్షులు కశెట్టి క ృష?మూర్తి, ప్రధాన కార్యదర్శి నారాయణ శ్రీనివాస కుమార్ కోశాధికారి దుద్దేల సురేష్ బాబు ఉపాధ్యక్షులు దేసు చరణ్ దాస్ గుప్తా నల్లగట్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.





# యాదవ సంఘం నంద్యాల ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు

**నంద్యాల ప్రతినిధి. జనవరి 10 .పల్లె వెలుగు**):యాదవ సంఘం నంద్యాల ఆధ్వర్యంలో యాదవ మహిళలకు ముగ్గుల పోటీలు 11-01-2025 శనివారం ఉదయం 9 గంటల నుండి ప్రారంభం .ముగ్గుల పోటీలతో పాటు భోగి మంటలు, హరిదాసు, గంగిరెద్దుల రాముడు సీత విన్యాసాలు మొదలగు కార్యక్రమాలు.మహిళలు పురుషులు సాంప్రదాయ దుస్తులు ధరించి రావలెను.మొదటి బహుమతి: 10000/ విలువ కలిగిన వెండి దీపపు కుందులు రెండు రెండవ బహుమతి: 8000/ విలువ కలిగిన వెండి గంధపు గిన్నెలు రెండు

మూడవ బహుమతి: 6000/ విలువ కలిగిన పుష్పం ఆకారంలో ఉన్న వెండి పసుపు కుంకుమ పూజా వస్తువు నాలుగవ బహుమతి: 4000/ విలువ కలిగినఇత్తడి ప్రమిదలు రెండు 13 ఇంచులు హైట్.ఐదవ బహుమతి: 2000/ విలువ కలిగిన ఇత్తడి ప్రమిదలు రెండు 9 ఇంచుల హైట్ ముగ్గులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతి సిల్డ్ ప్రధానం చేయబడును.మధ్యాహ్నం భోజన సౌకర్యం కలదు.ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయబడును.నిబంధనలు : యాదవ మహిళలకు మాత్రమే

10/10 విస్తీర?ం, ఒకరికి ఒక హెల్పర్ ఉండవచ్చు,చుక్కల ముగ్గులు మాత్రమే, ముగ్గు మరియు కలర్స్ ఎవరికి వారే తెచ్చుకోవాలి,సమయం 2 గంటలు, తుది నిర?యం జడ్జీలదే!! గమనించగలరు.



ఈ కార్యక్రమాన్ని ముఖ్యంగా యాదవ మహిళల్లో చైతన్యం కోసం, గ ృహిణులు మరియు వ్యాపారస్తులు ఉద్యోగస్తులు మొదలగు వ ృత్తులలో ఉండి.పండుగ సందరరేగా ముగ్గుల పోటీల కార్యక్రమంలో అందరూ ఒకే వేదికలో కలవాలనే ఒక ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది. రాబోయే రోజుల్లో యాదవ సంఘం ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ఈ సందరరేగా తెలియజేయడమైనది.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు ప ృధ్వీరాజ్ యాదవ్ ,భోధనం చంద్రశేఖర్ యాదవ్ నాగశేషుడు యాదవ్ కాళ్ల మహేష్ యాదవ్ పీరయ్య యాదవ్ విజయ శేఖర్ యాదవ్ మధు యాదవ్ శ్రీనివాసరావు యాదవ్ మొదలగు యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు


# ఉత్తరముఖ ద్వారం ద్వారా శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ





**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 10, పల్లె వెలుగు**

ఆళ్లగడ్డ మండలంలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన అహోబిలం లో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ని శుక్రవారం వైకుంత ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ ప్రహల్లాద వరదస్వామి ని ఉత్తరముఖ ద్వారం ద్వారా బంధుమిత్రులతో టిడిపి కార్యకర్తలతో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దర్శించుకున్నారు. ఈ సందరరేగా ఆలయ ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలన్ శ్రీదేవి భూదేవి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు తీర్థప్రసాదాలు ఆశీర్వాదాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైకుంత ఏకాదశి సందరరేగా ప్రజలు సుఖ, సంతోషాలతో జీవించాలని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామీ ని కోరుకున్నానన్నారు. తిరుమల ఘటనను ద ృష్టిలో పెట్టుకొని ఎక్కడ కూడా తొక్కిస లాటలు జరగకుండా, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవాదాయ సిబ్బంది, పోలీస్ శాఖ వారు భద్రత ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. ఆళ్లగడ్డ తాలూకా ప్రజలకు, కార్యకర్తలకు ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఆమె తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా డి.ఎస్.పి రవికుమార్ పర్యవేక్షణలో సిఐ డి మురలీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు కార్యకర్తలు ఆదిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొన్న

# టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్

**నంద్యాల ప్రతినిధి జనవరి 11 పల్లె వెలుగు**

నంద్యాల:- వైకుంత ఏకాదశి పండుగను పురస్కరించుకొని నేడు నంద్యాల పట్టణ పరిధిలోని సంజీవనగర్ గేట్ రామాలయంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ని , గుడిపాటి గడ్డ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాలను సందర్శించి, స్వామి వారిని దర్శించుకొని వేద పండితుల మంత్రోచ్ఛారేణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ .ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ వైకుంత ఏకాదశి సందరరేగా ఆలయాలను సందర్శించడం చాలా సంతోషంగా ఉందని కలియుగ దేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఈ వైకుంత ఏకాదశి అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని అలాంటి వారికి దేవుని కరుణ కటాక్షం ఎల్లవేళలా ఉంటాయన్నారు . అలాగే ప్రజలందరికీ వైకుంత ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం ఎన్ఎండి ఫయాజ్ ని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించే స్వామివారి ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సంజీవనగర్ గేట్ రామాలయం నందు భగవత్ సేవా సమాజ్ ప్రెసిడెంట్ సూరయ్య, మధు, శ్రీనివాసులు , టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు , కామిని మల్లికార్జున , బింగుమల్లె శ్యాంసుందర్ గుప్తా, ఉప్పరి సురేష్ కుమార్ , అశోక్ కుమార్ , మారుతి ప్రసాద్ , గుడిపాటి గడ్డ శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ నందు టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్ర రావు , చిన్నంశెట్టి శ్రీనివాసులు , బోయ రామక ృష? , మిడత మురళి , మిడత పురుషోత్తం , మెగా నాగరాజు , సింహాద్రి



సురేష్ బాబు , దండే నాగరాజు , పాపిశెట్టి మధు , గొల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొన్న టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్



**నంద్యాల ప్రతినిధి. జనవరి 10 .పల్లె వెలుగు** నంద్యాల వైకుంత ఏకాదశి పండుగను పురస్కరించుకొని నేడు నంద్యాల పట్టణ పరిధిలోని సంజీవనగర్ గేట్ రామాలయంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ని , గుడిపాటి గడ్డ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాలను సందర్శించి, స్వామి వారిని దర్శించుకొని వేద పండితుల మంత్రోచ్ఛారేణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ .ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ వైకుంత ఏకాదశి సందరరేగా ఆలయాలను సందర్శించడం చాలా సంతోషంగా ఉందని కలియుగ దేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఈ వైకుంత ఏకాదశి అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని అలాంటి వారికి దేవుని కరుణ కటాక్షం ఎల్లవేళలా ఉంటాయన్నారు . అలాగే ప్రజలందరికీ వైకుంత ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం ఎన్ఎండి ఫయాజ్ ని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించే స్వామివారి ప్రసాదాలను అందజేశారుఈ కార్యక్రమంలో సంజీవనగర్ గేట్ రామాలయం నందు భగవత్ సేవా సమాజ్ ప్రెసిడెంట్ సూరయ్య, మధు, శ్రీనివాసులు , టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు , కామిని మల్లికార్జున , బింగుమల్లె శ్యాంసుందర్ గుప్తా, ఉప్పరి సురేష్ కుమార్ , అశోక్ కుమార్ , మారుతి ప్రసాద్ , గుడిపాటి గడ్డ శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ నందు టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్ర రావు , చిన్నంశెట్టి శ్రీనివాసులు , బోయ రామక ృష? , మిడత మురళి , మిడత పురుషోత్తం , మెగా నాగరాజు , సింహాద్రి సురేష్ బాబు , దండే నాగరాజు , పాపిశెట్టి మధు , గొల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు



## అర్ధరాత్రి జిల్లాలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల క్రైమ్ . జనవరి 10 . .పల్లె వెలుగు** :నంద్యాల జిల్లాలో అర్ధరాత్రి వేళ నుండి నేటి ఉదయం తెల్లవారు జాము వరకు నంద్యాల టౌన్ మరియు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ వివిధ ప్రాంతాలలో వైకుంత ఏకాదశి, మరియు కొత్త సినిమాలు రిలీజ్ అవుతున్న సందరరేగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా ఆకస్మికంగా తనిఖీలు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నిర్వహించారు. వైకుంత ఏకాదశి సందరరేగా సందరరేగా నంద్యాల పట్టణం గుడిపాడిగడ్డలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం మరియు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ లోని అహోబిలం లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంను సందర్శించి భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం స్వామి వార్లను దర్శించుకున్నారు.నంద్యాల టౌన్ లో వివిధ సినిమా థియేటర్లలో కొత్త సినిమాలు రిలీజ్ అవుతున్న సందరరేగా భద్రత ఏర్పాట్లు పరిశీలించారు.ఈ సందరరేగా పోలీస్ అధికారులతో మాట్లాడుతూ బందోబస్తు విధులలో ఉన్న సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేస్తూ ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మరియు ఎప్పటికప్పుడు సమాచారం తనకు అందించాలని ఆదేశించారు.

## కోడి పందెం రాయుళ్లని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

**విశాఖపట్నం చీఫ్ బ్యూరో జనవరి 10 పల్లె వెలుగు** ఆనందపురం మండలం రామ వరం గ్రామం లో కోడి పందెం రాయుళ్ళని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలిసులు కోడి పందేల్లో మాజీ ఎమ్మెల్యే ను పట్టుకున్న పోలిసులు సుమారు 2 లక్షల 7 వేలు రూపాయలు 8 కోళ్ళు.. 20 కోడి కత్తులు 29 మంది పందెం రాయుళ్ళు అదుపులోకి తీసు కున్న పోలీసులు మాజీ గాజువాక ఎంఎల్ఏ చింతలపూడి వెంకట్రామయ్యతో పాటు 28 మందిపై కేసు నమోదు చేసిన ఆనందపురం పోలిసులు



# కోడిపందేలు, పేకాట, మట్కా నిర్వహుకుల పై కఠిన చర్యలు తీసుకుంటాం

**సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు**
**సంక్రాంతి సెలవులకు విహార యాత్రలకు వెళ్లేవారు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి**
**దొంగతనాలు ఇతర అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేసేందుకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలి**
**జిల్లా ఎస్పీ తుషార్ డూడి**

బాపట్ల చీఫ్ బ్యూరో జనవరి 10పల్లె వెలుగు
కోడిపందేలు, పేకాట, మట్కా నిర్వహుకుల పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి సంక్రాంతి సెలవుల ద ృష్ట్యా దొంగతనాలు, కోడిపందేలు, పేకాట, ఇతర జూద క్రీడలను కట్టడి చేసేందుకు జిల్లా ప్రజలకు పలు సూచనలు చేస్తూ పత్రిక ప్రకటన విడుదల చేసినారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ముఖ్య ప్రాధాన్యత ఇస్తున్నామని ఎస్పీ తెలిపారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలైన కోడిపందేలు, జూదం, మట్కా వంటి వాటి వలన అనేక మంది సులభంగా వచ్చే అధిక డబ్బులకు ఆశపడి పందేలు కాసి వారి ధనాన్ని నష్టపోతున్నారన్నారు. కనుక జిల్లాలో కోడిపందేలు, జూదం నిర్వహించకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో కోడిపందాలు, పేకాట, మట్కా నిర్వహించిన ప్రదేశాలపై, నిర్వాహకులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా జిల్లాలో కోడిపందాలు నిర్వహించినా, పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సంక్రాంతి సెలవులను పురస్కరించుకొని ఇంటికి తాళం వేసి స్వగ్రామాలకు, విహారయాత్రలకు, తీర్ధయాత్రలకు ఇతర ప్రాంతాలకు వెళ్లదలచిన వారు స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం తెలపాలని ఎస్పీ సూచించారు. సమాచారం అందించిన వారి గ ృహాల పై నిరంతర పోలీస్ నిఘా ఉంచడంతో పాటు ఆ ప్రాంతంలో పోలీస్ గస్తీ పెంచడం జరుగుతుందన్నారు. గస్తీ విధులలో ఉన్న పోలీస్ సిబ్బంది తరచు ఆ గ ృహాన్ని సందర్శించడం జరుగుతుందన్నారు. ఇంటిలో బంగారం, వెండి ఆభరణాలు ఇతర విలువైన వస్తువులు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో, లేదా ఇతర సురక్షితమైన ప్రదేశాలలో భద్రపరుచుకోవాలని ఎస్పీ సూచించారు. దొంగతనాలను అరికట్టుటలో, అవాంఛనీయ ఘటనలు నివారించడంలో, కోడిపందాలు, పేకాట, ఇతర జూద క్రీడలను అరికట్టడంలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ గారికి (లేదా) డయల్ 112 కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు ప్రజల సహకారం తోడైతే మెరుగైన సేవలను అందించగలుగుతామని ఎస్పీ తెలిపారు

## శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు ఉత్తర ద్వారా దర్శనం



సిరివెళ్ల. జనవరి 10 .పల్లె వెలుగు నంద్యాల జిల్లా సిరివెళ్ల మండలం కోటపాడు గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు ఆలయ పూజారి శ్రీనివాసులు స్వామి,శివ ప్రసాద్ శర్మ అర్చకత్వంలో వైకుంఠ ఏకాదశి సందఠరేగా వేకువజామునే స్వామి వారికి పంచామ ృతాభిషేకం నిర్వహించి విశేష పూజలు జరిపించారు .అనంతరం భక్తులు ఉత్తర ద్వారం గుండా ప్రవేశించి స్వామి వార్లను దర్శించుకున్నారు.భక్తుల తాకిడిని అంచనా వేసి గ్రామ ప్రజలు ముందస్తుగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. తధానంతరం సాయంకాలం విషు? సహస్రనామం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించడం జరిగింది. తర్వాత తీర్థ ప్రసాదము అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భక్తులు , గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

# మీ ఇల్లే విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ..
# పిఎం సూర్యఘర్ పథకంతో బిల్లులకు చెక్ .. అదనపు ఆదాయానికీ మార్గం

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

భీమవరంచీఫ్ బ్యూరో జనవరి 10,పల్లె వెలుగు
విద్యుత్ బిల్లులనుంచి విముక్తి పొందడానికి చక్కని పరిష్కరం ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం అని, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీతో ఇప్పుడు సోలార్ రూఫ్టాప్ పథకం సామాన్యులకు సైతం అందుబాటులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.లిమీఇల్లే విద్యుత్ ఉత్పత్తి కేంద్రంరోజు రోజుకూ పెరిగిపోతున్న విద్యుత్తు బిల్లుల సమస్యకు పరిష్కారం చూపించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక అదుతేమైన పథకాన్ని తీసుకొచ్చింది. ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేసుకుని ఉచిత కరెంటు పొందవచ్చు. సుదీరకాలం ఉచిత విద్యుత్తు పొందడమే కాదు మిగులు విద్యుత్తును విక్రయించి ఆదాయమూ పొందవచ్చు. అదే ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లి యోజన. దేశ వ్యాప్తంగా కోటి కుటుంబాలకు సోలార్ విద్యుత్తు ఏర్పాటుకు సబ్సిడీ ఇవ్వాలని కేంద్రం నిర?యించింది. ఒక్కో ఇంటిపై గరిష'ంగా 3 కిలోవాట్ల వరకు ఇన్స్టాల్ చేసుకోవచ్చు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం రూ.78 వేల చొప్పున సబ్సిడీని అందిస్తోంది.

**సబ్సిడీ ఇలా..**

పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా ఒక్కో కిలోవాట్కు కేంద్రప్రభుత్వం రూ.30 వేలు స్బిడీ ఇస్తుంది. రెండు కిలో వాట్లకు రూ.60 వేలు, 3 కిలోవాట్లకు అయితే మరో రూ.18 వేలు సబ్సిడీ అందిస్తుంది. అంటే ఇంటిపై 3 కిలోవాట్ల సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేసుకుంటే రూ.1.45 లక్షలు ఖర్చవుతుంది. దీనిపై కేంద్రం రూ.78 వేలు రాయితీ అందిస్తుంది. మిగితా సొమ్మును ఎలాంటి గ్యారంటీ లేకుండానే బ్యాంకు ద్వారా రుణం తీసుకోవచ్చు.

**విద్యుత్ బిల్లుకు ఆదా**

నెలకు 0-150 యూనిట్ల వరకు కరెంట్ వాడుకునే వారికి కేవలం 100 చదరపు అడుగుల విస్తీర?ంలోనే, 1-2 కిలోవాట్ల సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకోవచ్చు. 150-300 యూనిట్ల వరకు అయితే 2-3 కిలోవాట్ల ప్యానళ్లు ఏర్పాటు చేసుకోవచ్చు. ఆపైన సైతం ఏర్పాటు చేసుకోవచ్చు. అయితే సబ్సిడీ మాత్రం గరిష్టంగా రూ.78 వేలు మాత్రమే వస్తుంది. ఈ స్కీమ్ ద్వారా వచ్చే విద్యుత్తును మీ అవసరం మేరకు వాడుకుని, మిగిలిన కరెంటును నెట్ మీటరింగ్ ద్వారా ఇతరులకు విక్రయించుకోవచ్చు. డిస్కం కు విక్రయించే విద్యుత్ ప్రతీ యూనిట్కు రూ.2.83 పైసలు చెల్లిస్తుంది.

**ఏడాదికి రూ.30వేలు ఆదా**

సూర్య ఘర్ అధికారిక వెబ్సైట్లో పేర్కొన్న వివరాల ప్రకారం 1 కిలోవాట్కు 120 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. ప్రస్తుత రేట్ల ప్రకారం నెలకు రూ.1000 బిల్లు వస్తుంది. సోలార్ ప్యానళ్ల ఖర్చు రూ.338 మాత్రమే. అంటే ఏడాదికి రూ.8 వేలు ఆదాయ అవుతుంది. 240 యూనిట్లు వినియోగిం వారికి నెలకు రూ.2 వేలు బిల్లు వస్తుంది. సోలార్ వ్యవస్థ ద్వారా రూ.333 ఖర్చవుతుంది. 360 యూనిట్లు వినియోగించే వారికి అయితే ఏడాదికి రూ.32 వేలు ఆదా అవుతాయి.

**దరఖాస్తు విధానం ఇలా**

పీఎం సూర్య ఘర్ పోర్టల్ %జూఎంబతీఝస్త్రఝుతీ.స్త్రశీజ.అఅ%లో రిజిస్టర్ చేసుకోవాలి. మీ రాష్ట్రం, విద్యుత్తు సరఫరా కంపెనీ ఎంపిక చేసుకోవాలి. విద్యుత్ కనెక్షన్ నంబర్, ఫోన్ నంబర్, ఇ-మెయిల్ ఐడీ ఇవ్వాలి. ఆ తర్వాత మీ విద్యుత్తు కన్స్యూమర్ నంబర్, ఫోన్ నంబర్తో లాగిన్ కావాలి. రూఫ్ టాప్ సోలార్ కోసం అప్లయ్ చేయాలి. ఫారం ఫిల్ చేసి డిస్కమ్ నుంచి అనుమతులు వచ్చే వరకు వేచి ఉండాలి. అనుమతులు వచ్చిన తర్వాత డిస్కమ్ గుర్తింపు పొందిన విక్రేతల నుంచి సోలార్



ప్లాంట్ ఏర్పాటు చేసుకోవాలి. ఆ తర్వాత వివరాలను పోర్టల్లో సమర్పించి నెట్ మీటర్ కోసం దరఖాస్తు చేయాలి. నెట్ మీటర్ ఇన్స్టాల్ చేశాక డిస్కమ్ అధికారులు తనిఖీ చేస్తారు. ఆ తర్వాత కమిషనింగ్ సర్టిఫికెట్ ఇస్తారు. ఈ రిపోర్ట్ వచ్చాక మీ బ్యాంకు ఖాతా వివరాలతో క్యాన్సిల్ చేసిన చెక్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలి. 30 రోజుల్లో సబ్సిడీ వస్తుంది. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం సామాన్యులకు ఒక వరం అని, ఇళ్లపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసుకొని విద్యుత్ ఉత్పత్తి చేయెచ్చు, మీ ఇంటికి అవసరమైన విద్యుత్ను ఇంటిపైనే ఉచితంగా ఉత్పత్తి చేయవచ్చుఅని కలెక్టర్ తెలిపారు. సుదీరకాలం పాటు సూర్యఫలకాలు పనిచేస్తాయని, మీరు పెట్టిన పెట్టుబడి ఐదేళ్లకే తిరిగి వస్తుందన్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని తమ ఇళ్లపైన లేదా ఖాళీ స్థలాల్లో సోలార్ రూఫ్ టాప్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు.

## నంద్యాల టౌన్ స్థానిక 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు సభ్యత్వం నమోదు కార్యక్రమం వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు ఆధ్వర్యంలో



నంద్యాల ప్రతినిధి జనవరి 11 పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ ఎం.డి. ఫరూక్,నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం.డి. ఫిరోజ్,రాష్ట్ర యువ నాయకుడు ఎన్ ఎం.డి.ఫయాజ్ ఆదేశాల మేరకులినంద్యాల టౌన్ స్థానిక వై.యస్.ఆర్ నగర్ 38వ వార్డు నందు సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని వార్డు ఇన్చార్జి తాటికొండ బుగ్గ రాముడు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సభ్యత్వం చేసుకోవడం ద్వారా వచ్చే ప్రయోజనాలు ఆయన ప్రజలకు వివరించారు. ఈరోజు ఆయన ఆధ్వర్యంలో దాదాపుగా 200 సభ్యత్వాలు పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్ బాబు,వడ్డే నాగేంద్ర,హిమామ్ హుస్సేన్,జాఫర్,ఎమ్. ఎస్. కేబుల్ శివ, హుస్సేన్,విజయ్,రవి తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైపిపీఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముగ్గుల పోటీలు



ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 10 పల్లె వెలుగు
ఆళ్లగడ్డ పట్టణంలో వైపిపిఎంప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంక్రాంతి పండగ పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులకు ప్రథమ ఏం పద్మావతి నాగలక్ష్మి హేమలక్ష్మీ ద్వితీయ బహుమతి గురు లక్ష్మీ లక్ష్మీ దేవి త ృతీయ రూ క్షాన సుహాసిని రమీజా చతుర్ధ శ్వేత నాగ హారిక బహుమతులను కళాశాల ప్రిన్సిపాల్ వై. అజయ్ కుమార్ ప్రధానము చేశారు . కళాశాల అధ్యాపకులు సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు అనంతరం భోగిమంటలు వేసి విద్యార్థులందరూ న ృత్యం చేస్తూ సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు.

# ఎంబిబిఎస్ డాక్టర్లను మించిపోతున్న శంకర్ దాదా ఆర్ఎంపీ డాక్టర్లు

**పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆర్ఎంపీలు**
**అర్హత లేని ప్రాథమిక వైద్యులే ఇక్కడ అనుభవం గల డాక్టర్లు**
**మాటలే పెట్టుబడి డబ్బు మాటలకే ప్రాధాన్యం**
**గ్రామీణ వైద్యుల యమకింకరుల లైసెన్స్ చూడని డ్రగ్స్ ఇన్స్పెక్టర్**
**ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ఎంపీ డాక్టర్లు**

పల్లె వెలుగు డిసెంబర్ 10 డోన్ పట్టణం లో ఆర్ఎంపీ డాక్టర్ల వైద్యం పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాడటం, రెవిన్యూ సిబ్బంది ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అర్హత కలిగిన వైద్యులు మాత్రమే వైద్యం చేయవలసి ఉండగా అరకొర తెలిసిన వైద్యంతో అమాయక ప్రజల ఆరోగ్యాలతో ఆదాయమే పరమావధిగా సూదులు, సెలైన్లు పెడుతూ లెక్కలు కుప్పలు పోసుకుంటున్న ఆర్ఎంపిలు ఎక్కువయ్యారు. నిరక్ష రాశులను తమ టార్గెట్గా చేసుకొని మాయ మాటలు చెబుతూ మోతాదుకు మించిన నిషేధిత మందులు ఇస్తూ వైద్యం చేస్తున్నారు. నిషేధిత మందులు వాడకూడదని ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టినా నిరుపయోగమే అవుతున్నాయి. ఏ సాయి జబ్బుకు ఎంత మోతాదు ఇవ్వాలో తెలియని ఆర్ఎంపీ వైద్యులు ఇష్టం వచ్చినట్లు డోసులు ఇస్తూ ప్రజల ఆరోగ్యలతో



చెలగాడటం ఆడుతున్నారు. ప్రభుత్వ వైద్య సిబ్బంది తక్కువేమీ కాదు గఠవేతి అయింది మొదలు కాన్పు సక్రమంగా అయ్యేవరకు బాధ్యతగా ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం చేయించా కలిసిన సిబ్బంది, ఆశా వర్కర్లు ప్రైవేటు వైద్యశాలలకు తరలిస్తూ కమిషన్లకు కక



ృతి పడుతున్నారు. ప్రభుత్వ జీతంలో పనిచేస్తూ ప్రైవేటుగా అందే ఆదాయం కోసం గఠవేతులకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం సకాలంలో వైద్యం అందదంటూ తల్లి బిడ్డ క్షేమం కోసం మెరుగైన వైద్యం ప్రైవేటు వైద్యశాలలో దగ్గరుండి చేపిస్తానంటూ మాయమాటలు చెబుతూ తరలిస్తున్నారు. గఠరే దాల్చింది మొదలు కాన్పు జరిగే వరకు రికార్డులకే పరిమితమవుతున్న గఠవేతులు ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు ఎందుకు రాలేదని ప్రశ్నించే నాధుడే కరువు అవటం కూడా వీరి అవకాశానికి ఒక్క కారణమే వైద్యం వికటిస్తే పెద్దమనుషులు నడుమ పంచాయతీలు పెట్టి పోయిన ప్రాణం తిరిగి తృలేము కదా ఏవో అయిపోయింది అంటూ ఎంతో ఎంతో సొమ్ములు ము ట్ట చెబుతూ చేతులు దులుపుకుంటున్నారు. ఆపదలో ప్రథమ చికిత్స చేసి అర్హత కలిగిన వైద్యులకు పంపాల్సిన శంకర్ దాదాలు తామే అర్హత కలిగిన వైద్యులు గా వారి వద్దకు వచ్చిన పేషెంట్స్ కు సూదులు, బాటిల్లో అంటూ బెండు తీసి ఆర్థికంగా గుళ్ళు చేస్తూ శ ృతి మించిన అనారోగ్యంతో ఉంటున్న వారిని కమిషన్ల కక ృతితో రెఫెర్లు చేసి చేతులు దులుపుకోవడం కాదు కమిషన్లతో చేతులు తడుపుకుంటున్నారు.

# కౌలు రైతులకు పంట రుణాల మంజూరు పంటల బీమా పథకం పై అవగాహన సదస్సు






## జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

యలమంచిలి: చీఫ్ బ్యూరో జనవర10 పల్లె వెలుగు కౌలు రైతులు విరివిగా బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలపడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు.

శుక్రవారం యలమంచిలి మండలం గుంపర్రు గ్రామం సచివాలయం వద్ద నిర్వహించిన కౌలు రైతులకు పంట రుణాలు మంజూరు, పంటల బీమా పథకంపై జరిగిన అవగాహన సదస్సుకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కౌలు రైతులకు, రైతులకు బ్యాంకు రుణాలు, పంటల బీమాపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్న సంబంధిత శాఖల అధికారులు ద ృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. రైతులు అధికారుల వద్దకు వచ్చి వారి ఇబ్బందులను తెలియజేసిన యెడల వాటిని పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కౌలు కార్డు దారులందరికి వ్యవసాయ పంట రుణాలు తప్పనిసరిగా ఇవ్వాలని బ్యాంకర్స్ ని ఆదేశించారు. దీనికి సంబంధించిన అర్హులు అయినా రైతుల జాబితాను రైతు సేవా కేంద్రాల వారీగా విభజించి మండల వ్యవసాయ అధికారికి అందజేయాలని అన్నారు అర్హులైన రైతులు అందరిని రైతు సేవా కేంద్రం అసిస్టెంట్ సహాయకులు ద్వారా రైతులను బ్యాంకులకు సమీకరణ చేయాలని అన్నారు. ఈ నెలాఖరు లోపు అందరికీ రుణాలు అందేలా చూడాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అందరికీ రబీ పంట కాలంలో ఈ పంట నమోదు చేయించాలని అన్నారు. ప్రస్తుతం ఊడుపులు జరుగుచున్న కారణంగా రైతు సేవా కేంద్రం సహాయకులు త్వరితగతిన ఇ-పంటలో వారి పేర్లను నమోదు చేయడమేకాకుండా, వాస్తవ సాగుదారులను మాత్రమే గుర్తించి నమోదు చేయాలని ఆదేశించారు. ఇంకా ఎక్కడైనా ధాన్యం విక్రయించని రైతులు ఉంటే లక్ష్యానికి మించి ధాన్యమును ఆర్ ఎస్ కె ద్వారా కొనుగోలు చేయాలని సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ ఎ.నాగేంద్ర ప్రసాద్, ఏ డి ఏ అనిల్ కుమారి, తహసిల్దార్ గ్రంధి పవన్, ఎంపిఓ దేవి, గ్రామ సర్పంచ్, రైతులు, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మహానంది క్షేత్రంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు


## శ్రీ సీతా రామలక్ష్మణుల వారికి వైభవంగా లక్ష పుష్పార్చన



మహానంది జనవరి 10 పల్లె వెలుగు – మహానంది పుణ్యక్షేత్రంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని వైభవంగా లక్ష పుష్పార్చన పూజలు నిర్వహించారు.ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు వేదొక్తంగా విశేష పూజలు నిర్వహించారు.తెల్లవారుజాము నుంచే మూలమూర్తులకు ఉపచార పూజలు చేశారు.ఉత్తర గాలిగోపురం ద్వార%శీ% వద్ద ద్వారా పూజ,హనుమత్ వాహనంపై శ్రీ సీతా రామచంద్రస్వామి వారిని ప్రతిష్టించారు.షోడశోపచార పూజలతో పాటు తిరుప్పావై సేవ నిర్వహించారు.అనంతరం శ్రీ సీతా సమేత కోదండ రామలక్ష్మణ స్వామివారి మూలమూర్తులకు లక్ష పుష్పార్చన ,సంకల్ప పూజ,నీరాజన మంత్రపుష్పాలు,మహా మంగళహారతుల సేవలు వైభవంగా నిర్వహించారు.పూజలు అనంతరం భక్తులకు ప్రసాదం వితరణ చేశారు.ఈ పూజా కార్యక్రమంలో లక్ష పుష్పార్చన పూజ దాతలు మాజీ ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి,రామ పుల్లమ్మ దంపతులు,ఆలయ ఏఈఓ మధు గాయత్రి దంపతులు,ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి దేవస్థానం అధికారులు,సిబ్బందిపాల్గొన్నారు.వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.



# పాడి రైతులకు బాసటగా మినీ గోకులం షెడ్లు



మహానంది జనవరి 10 పల్లె వెలుగు పాడి రైతులకు జీవనోపాధికి బాసటగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ మార్గదర్శకాలతో ఉపాధిహామీ నిధులతో ప్రభుత్వ సబ్సిడీ కింద రుణాలు అందజేస్తూ వారి జీవన అభివ ృద్ధికి దోహదం చేస్తున్నారని కర్నూలు,కడప కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి పేర్కొన్నారు.మహానంది మండలం తిమ్మాపురంలో 3,బొల్లవరం గ్రామంలో 1 మినీ గోకులం షెడ్లను ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్వినితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడిరైతుల సంక్షేమాభివ ృద్ధి కోసం చర్యలు చేపట్టిందన్నారు.గత వైసీపీ పరిపాలనలో గోకులం షెడ్లను పూర్తిగా విస్మరించిందన్నారు.ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం మరలా అధికారంలోకి రావడంతో వాటికి పూర్వవైభవం తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.గ్రామాల్లో పశుపోషణ,కోళ్లు,గొర్రెలు, మేకలు పెంపకానికి మెరుగైన వసతి కల్పిస్తూ,పెంపకందార్లను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి,టిడిపి మండల అధ్యక్షుడు ఉల్లి మదు,ఎంపీడీవో మహబూబ్ దౌలా,ఈవోఆర్డి నాగేంద్రుడు,ఏపీవో మనోహర్,పశువైద్యాధికారి కరుణాకర్,తెలుగంగ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ క్రాంతి కుమార్ యాదవ్,టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ నరాల మౌళిశ్వర్ రెడ్డి,అధికారులు,టిడిపి నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.





# అత్యంత భక్తి శ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి,

## ప్రత్యేకా లంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన వెంకటేశ్వర స్వామి,

## స్వామిని దర్శించుకునేందుకు వందలాదిగా తరలివచ్చిన భక్తులు,



ఆత్మకూరు జనవరి 10 పల్లె వెలుగు శ్రీ క్రోధినామసంవత్సరం పుష్య మాసం వైకుంఠ ఏకాదశిమోక్షతముక్కోటి ఏకాదశినిపురస్కరించుకొని శు క్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఏకాదశి పూజలో నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారినిదర్శించుకున్నారు, వైకుంఠ ఏకాదశి సందర్భంగా పట్టణంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి స్వామి వారికి ప్రత్యేక అలంకారం పూజలు నిర్వహించారు, భగవంతుని దర్శించుకున్నాలంటే భక్తి ఒక్కటే మార్గం బ్రహ్మాది సకల దేవత మునులందరు ఎంతో తపస్సు చేస్తే గాని వైకుంఠ వాసుని దర్శనం లభించదు, అలాంటి విరాట్. పురుషుని రూపం మనకు వైకుంఠ ఏకాదశి రోజున సులభంగా లభిస్తుంది, అందుకే భక్తులు వైకుంఠ ఏకాదశి నాడు సర్వోత్త ృష్టమైన దివ్య మంగళ విగ్రహ స్వరూపాన్ని దర్శించుకుని భక్తితో అర్పించి పూజించి సేవించుకున్నారు, ఇలాంటి విశేష సమయంలో దీపక్రాంతులతో మంగళ హారతులతో శ్రీ స్వామి

వారికి స్వాగతం పలికారు, పాపాలన్ని తొలగి ధైర్యాన్ని అఖండ లక్ష్మీ ప్రాప్తి కలిగించేందుకు దీపాలను వెలిగించారు, దీనివల్ల మనలో ఉండే ఈతి బాధలైన రోగ శత్రుభయం నివారించి సంతోషాన్ని ప్రసాదించేలా దీపాలను వెలిగించి స్వామివార్లను దర్శించుకొని పుణితులై యారు, వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ఉదయం 4, గంటల నుంచి స్వామివారిని దర్శించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఉదయం నుంచి సాయంత్రం వరకు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది,





# వెదరు బెదరు లేకుండా అక్రమాలు

## పచ్చదనం పై వేటు

## వ్యాపారులతో కుమ్మక్కైన డిఆర్ఓ



పల్లె వెలుగు శిరివెళ్ళ: (పచ్చర్ల)బీ నల్లమల అటవీ ప్రాంతం దశాబ్దాలుగా అక్రమార్కులకు వరంగా మారింది. 30 ఏళ్లలో నల్లమలలో ఎర్రచందనన్ని ఇష్టానుసారంగా తలలించుకుపోవడంతో విలువైన సంపద దాదాపు మాయమైంది. విలువైన ఎర్రచందనం కనిపించకపోవడంతో అక్రమార్కుల కళ్ళు వెదుర్ల పై పడింది. నిత్యం వెదుర్ల ఆక్రమణ రవాణా వ్యాపారులతో అధికారులు కుమ్మక్కై యదేచ్ఛగా సాగుతుంది. రూ.30కి కొని రూ.70కి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వెదుర్ల తో గ ృహపకరణలు, కలప సామాగ్రి, బుట్టలు, విసనకర్రలు, గుడిసెల నిర్మాణానికి, విస్తర్ల అల్లికకు, అరటి తోటలకు, ఐస్ క్రీమ్ పుల్లలకు, ఇలా ఎన్నో రకాల వస్తువులను తయారు చేసేందుకు వినియోగిస్తున్నారు. స్మగ్లర్లు అక్రమంగా వెదుర్ల ను తరలించి అడవి సమీపంలోని గ్రామాల్లో నిల్వ ఉంచి అక్కడినుండి జాతీయ రహదారి మీదుగా కరా?టక, తెలంగాణ కు తరలిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. కావున సంబంధిత అధికారులు శిరివెళ్ల పరిధిలోని పచ్చర్ల ప్రాంతాలకు చెందిన స్మగ్లర్లు అధికారులతో కుమ్మక్కై అక్రమంగా వెదుర్లు ను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ప్రక ృతి ప్రియులు పేర్కొన్నారు.

# మహానంది క్షేత్రంలో వైభవంగా స్వామివారి పల్లకి సేవ



మహానంది జనవరి 10 పల్లె వెలుగు – మహానంది క్షేత్రంలో వెలిసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారికి వైకుంఠ ఏకాదశి పర్వదినం శు క్రవారం సందర్భంగా వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు.ముందుగా శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయ వేదపండితులు,అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజలు అనంతరం మేళా తాళాల నడుమ ఆలయ ప్రాకారంలో వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీశైలం వైభవంగా విశేష పుష్పార్చన





**శ్రీశైలం. జనవరి 10 . పల్లె వెలుగు:**
పుష్యశుద్ధ ఏకాదశి సందరరేగా ఈ శుక్రవారం శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పుష్పార్చన జరిపించబడుతోంది. శుక్రవారం
సాయంకాలం గం. 6.30 నుంచి అక్కమహాదేవి అలంకారమండపంలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు పుష్పార్చన నిర్వహించబడుతున్నది. ఈ పుష్పకైంకర్యములో పలురంగుల గులాబీలు, పలు రంగులలోని చేమంతులు, సుగంధాలు, నూరువరహాలు, కాగడా మల్లెలు, సన్నజాజులు, విరజాజులు, తెల్లగన్నేరు, ఎర్రగన్నేరు, కనకాంబరం, సంపంగి, ఎర్రతామర, నీలం తామర, నందివర్ధనం, గరుడవర్ధనం మొదలైన పుష్పాలు, బిల్వం, దవనం, మరువం, మొదలైన పత్రాలతో శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పూజాదికాలు నిర్వహించబడుతున్నాయి. సుమారు 4వేల కేజీల పుష్పాలు ఈ పుష్పార్చనకు వినియోగించబడుతున్నాయి. మొత్తం 40 రకాల పుష్పాలతో ఈ పుష్పార్చన జరిపించడం జరుగుతోంది.

కాగా ఈ పుష్పార్చనలో ముందుగా అర్చకస్వాములు, వేదపండితులు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. సంకల్పంలో దేశం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడిపంటలు సమ ృద్ధిగా ఉండాలని, దేశంలో సుఖశాంతులు విలసిల్లాలని, జనులందరికీ సుఖసంతోషాలు కలగాలని, ప్రమాదాలు, అకాల మరణాలు సంభవించకుండా ఉండాలని చెప్పబడింది. అనంతరం పూజాదికాలు నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది. మహాగణపతి పూజ తరువాత శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా పుష్పార్చన జరిపించబడుతున్నది.

కాగా ఈ పుష్పార్చన సందరరేగా వేదపారాయణలు జరిపించబడుతున్నాయి. దేవస్థానం వేదపండితులే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మరో 15 మంది వేదపండితులు కూడా ఈ పారాయణలను చేయడం జరుగుతోంది. అదేవిధంగా శివసహస్రనామస్తోత్రపారాయణలు, లలితాసహస్రనామ పారాయణలు కూడా జరిపించబడుతున్నాయి. జ్యోతిర్లింగ స్వరూపుడైన మల్లికార్జునస్వామివారు పుష్పప్రియుడని ప్రతీతీ. మల్లికాపుష్పాలతో పూజింపబడిన కారణంగానే శ్రీస్వామివారికి మల్లికార్జునుడనే పేరు ఏర్పడింది. యుగయుగాలనుంచి కూడా కరవీరుడు, పుష్పదంతుడు, చంద్రవతి మొదలైన భక్తులెందరో స్వామివారికి పుష్పకైంకర్యాన్ని చేసి తరించారు

# మహానంది మోడల్ స్కూల్ కు మరోసారి జాతీయ వేదికపై గుర్తింపు




**మహానంది జనవరి 10 పల్లె వెలుగు:** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ కు మరోసారి జాతీయ వేదికపై గుర్తింపు లభించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మణరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది జాతీయస్థాయిలో నేషనల్ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ నిర్వహించిన గ్రీన్ స్కూల్ ప్రోగ్రాం ఆడిట్ నందు ఎ పి మోడల్ స్కూల్, మహానంది గ్రీన్ రేట్ సాధించడం జరిగిందన్నారు. జాతీయ స్థాయి ఆడిట్ లో మన రాష్ట్రం నుంచి 113 పాఠశాల లు జిఎస్పీ ఆడిట్ సబ్మిట్ చేయగా అందులో కేవలం 16 స్కూల్ మాత్రమే గ్రీన్ రేట్ సాధించాయన్నారు. మన నంద్యాల జిల్లా నుంచి ఏపీ మోడల్ స్కూల్ మహానంది పాఠశాల మాత్రమే గ్రీన్ రేట్ సాధించిందడం జరిగిందన్నారు. ఈ పాఠశాలకు ఫిబ్రవరి 4వ తేదీన ఢిల్లీలో జరిగే జాతీయ జి ఎస్ పి కార్నివాల్ నందు గ్రీన్ సర్టిఫికెట్ ను బహుకరిస్తారని తెలిపారు జంతుశాస్త్ర అధ్యపకురాలు అసిఫా భాను,వ్యవసాయ వ ృత్తి విద్య ఉపాధ్యాయురాలు శ్రీకళ మరియు విద్యార్థి బ ృందం చేసిన క ృషితో జాతీయ స్థాయి గుర్తింపు మరలా పాఠశాలకే కాకుండా జిల్లాకు కూడా దక్కిందని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ విజయానికి సహకారం అందించిన ఉపాధ్యాయ మరియు కార్యాలయ సిబ్బందితో పాటు విద్యార్థుల కృషిని ఆయన అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలకు క ృషి చేయనున్నట్లు తెలిపారు.

## మహానంది క్షేత్రంలో దోమల నివారణకు ఫాగింగ్ చర్యలు



**మహానంది జనవరి 10 పల్లె వెలుగు** మహానంది క్షేత్రంకు వచ్చే భక్తులకు దోమల బెడద నుండి రక్షణ కల్పించేందుకు శుక్రవారం రాత్రి దేవస్థానం అధికారులు ఫాగింగ్ చర్యలు చేపట్టారు. ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఏఈఓ వై. మధు,ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,పారిశుధ్యం సిబ్బందితో ఆలయ ప్రాంగణాల్లో, మాడవీధుల్లో పాగింగ్ చేయించారు.

## ఈ నెల 12 న ముఖ్యమంత్రి తిరుపతి జిల్లా పర్యటన

### పర్యటన ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్





**తిరుపతి, చీఫ్ బ్యూరో జనవరి10 పల్లె వెలుగు** ఈనెల జనవరి 12న తిరుపతి జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రానున్నారని పట్టణం నందు ఎజి అండ్ పి గ్యాస్ వారి కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో సీఎం కార్యక్రమాల సమన్వయ కర్త పెందుర్తి వెంకటేశ్వర్ రావు, జెసి శు భం బన్సల్, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి మౌర్య మరియు సంబంధిత అధికారులతో కలిసి సిఎం గారు పర్యటించే ప్రదేశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

అంతకు మునుపు స్థానిక కలెక్టరేట్ మిని సమావేశ మందిరం నందు కలెక్టర్ గారు అధికారులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేస్తూ అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, ఆర్డీవో తిరుపతి రామ్మోహన్, జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి, జిల్లా సివిల్ సప్లై అధికారులు రాజు, ఎస్ ఈ మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పాల్గొన్నారు.

# ఆ 'భూసేకరణ'ను తేల్చండి

గత జగన్ ప్రభుత్వంలో నవరత్నాల కింద జగనన్న ఇంటిస్థలాల పంపిణీ కార్యక్రమాన్ని ఒక తంతులా నడిపించారు. 30 లక్షల మందికి ఇంటిస్థలాలు ఇచ్చామని జగన్ గొప్పగా చెప్పుకొన్నారు. తాము ఇళ్లు కాదు...ఏకంగా కాలనీలు, గ్రామాలనే నిర్మిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఈ పేరిట 26 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని వాడారు. అదనంగా మరో 32వేల ఎకరాల ప్రైవేటు భూమిని కొనుగోలు చేశారు. ఇందుకోసం 18వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చుపెట్టారు. అయితే, భూ సేకరణలో భారీ గోల్‌మాల్ జరిగినట్టు అప్పట్లోనే కలకలం రేగింది. తొండలు గుడ్లుపెట్టని భూములు, కనీసం పంటకు ఏమాత్రం రాని బీడు భూములను వైసీపీ నేతలు కారుచౌకగా కొని ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ధరలకు అంటగట్టారు. ఈ ప్రక్రియకు నాటి రెవెన్యూశాఖ అధికారులు, కొందరు కలెక్టర్లు, ఆర్డీవోలు, ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించారు. ఎకరా రెండు లక్షలు చేయని భూమిని వైసీపీ నేతలు కొని, దాన్నే ప్రభుత్వానికి రెండు కోట్ల చొప్పున అంటకగట్టిన ఉదంతాలు కోకొల్లలు. పరిహారం ముసుగులో వైసీపీ నేతలు కోట్లాది రూపాయలు దండుకున్నారు. రెవెన్యూశాఖలో నాటి ఓ కీలక అధికారి, ఎనిమిది మంది ఐఏఎస్ అధికారులు ( కలెక్టర్. జేసీ), 28 మంది ఆర్‌డీవోల (డిప్యూటీ కలెక్టర్) పాత్రపై అనేకానేక ఆరోపణలు వచ్చాయి. నాటి జగన్ మంత్రులు, కొందరు ఎంపీల పాత్రపై అప్పట్లోనే ఆరోపణలు వచ్చాయి.

**ఇదీ నేపథ్యం..**

కూటమి ప్రభుత్వం వచ్చాక జగనన్న ఇంటిస్థలాల రిపోర్టులను పరిశీలన చేయగా, నేటికీ 9 లక్షల మంది లబ్ధిదారులు ఇంటిపట్టాలు తీసుకోలేదు. జగన్ చెప్పిన 30 లక్షల జాబితాలోనిదే ఈ సంఖ్య. ఇదిగాక, మరో 3.64 లక్షల మంది అనర్హులకు కూడా ఇంటిపట్టాలు ఇచ్చారన్న ఫిర్యాదులు ఉన్నాయి. వీటిపై క్షేత్రస్థాయిలో ప్రా?థమిక విచారణ చేసినప్పుడు భూముల కొనుగోలులో జరిగిన అక్రమాలు బయటపడ్డాయి. దీనిపై ఇటీవలే గ ృహనిర్మాణశాఖ, విజిలెన్స్ విభాగాలు ప్రభుత్వానికి నివేదించాయి. ఈ నేప?థ్యంలో ఇక ఈ అంశంపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రభుత్వం.....విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని ఆదేశించింది.

గతంలో జరిగిన భూమి రికార్డుల పున:పరిశీలన కార్యక్రమంలో కొందరు కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు విచారణ బ ృందాలకు సహకరించలేదు. అవసరం ఉన్న నివేదికలు అందించలేదు. దీంతో కీలకమైన విశాఖ జిల్లాలో అసైన్డ్, గ్రామకంఠం భూముల విషయంలో ఎలాంటి అక్రమాలు జరగలేదని, అత్యంత పారదర్శకంగానే రికార్డులున్నాయని నివేదికలు ఇచ్చారు. అసలు అక్రమాలకు విశాఖ జిల్లానే అడ్డాగా ఉందని ప్రభుత్వం భావిస్తుంటే, అక్కడ ఏ తప్పు జరగలేదని ఆ జిల్లా కలెక్టర్ నివేదికలు పంపడం ప్రభుత్వాన్ని షాక్‌నకు గురిచేసింది. ఈ అనుభవం నేప?థ్యంలో జగన న్న ఇంటిస్థలాలపై జరిగే విచారణకు ప్రతి కలెక్టర్, రెవెన్యూ అధికారి అంటే.... ఆర్‌డీవో, తహసిల్దార్, ఇతర అధికారులు సహకరించాలని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా ఆదేశాలు జారీ చేశారు. "జగనన్న ఇంటిస్థలాల కాలనీల కోసం 2019-2024 కాలంలో జరిగిన భూ సేకరణపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. అయితే, విచారణలో క్రియాశీలకంగా పాల్గొంటున్న అధికారులకు సరైన సమాచారం, సహకారం అందించాలి. వారు కోరిన డాక్యుమెంట్లు, నివేదికలు అందించాలి. ఈ విషయంలో ఏ అధికారి అయినా విజిలెన్స్‌కు సహకరించకపోయినా, ఉద్దేశపూర్వకంగా సహాయనిరాకరణకు దిగినా కఠినచర్యలు తప్పవు" అని సిసోడియా తన ఆదేశాల్లో హెచ్చరించారు



# సూర్యాపేట జిల్లాలో రోడ్డు ప్రమాదం

### నలుగురు ప్రయాణికులు మృతి

### 17 మందికి గాయాలు



**సూర్యాపేట ప్రతినిధి జనవరి 10 పల్లె వెలుగు** ఖమ్మం నుంచి హైదరాబాద్ వెళుతున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్ సూర్యాపేట సమీపంలో ఖమ్మం హైవేపై రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది బస్సులో ప్రయాణిస్తున్న నలుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మ ృతి చెందారు 17 మందికి గాయాలు కావడంతో సూర్యాపేట ఏరియా హాస్పిటల్ తరలించారు. పోలీస్ లు సహాయక చర్యలు చేపట్టారు

# పండగకి ఊరెళ్తున్నారా అయితే జాగ్రత్త

### -నంద్యాల తాలూకా పోలీసు వారి సూచన

**నంద్యాల క్రైమ్ . జనవరి 10 పల్లె వెలుగు** :మీ ఇంటి భద్రత గుర్తించి ఈ కింది. సూచనలు పాటించండ. ఊరుకు వెళ్లే ముందు పేపర్ పాల ప్యాకెట్ వాళ్ళని మీరు వచ్చేవరకు రావద్దని చెప్పండి. ఇంట్లో విలువైన వస్తువులు పెట్టకుండా లాకర్లలో పెట్టండి. మీ సిసి కెమెరాలు పనిచేస్తున్నయో లేవో చెక్ చేసుకోండి. ఇంటి ఆవరణలో/హాల్లో లైట్ వెలిగేలా చూడండి. ఇంటి ముందు ప్రతిరోజూ శుభ్రం చేయమని పనివాళ్ళకు చెప్పండ. స్థానిక పోలీస్ స్టేషన్‌లో తెలియజేయండి.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com